తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 18 డిసెంబర్ 2024 | పేజీలు-13

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




# అసెంబ్లీలో అప్పులపై రగడ

- నేతల మధ్య మాటల యుద్ధం
- ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ
- గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్
- “అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?” భట్టి సవాల్
- నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్...
- ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు శాసనసభ ఆమోదం




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. అప్పులపై అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు - మిగతా3లో

## కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

హైదరాబాద్



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా - మిగతా3లో

## సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి,



# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు. అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు.



జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

# అసెంబ్లీలో అప్పులపై రగడ

-మొదటిపేజీ తరువాయి

చేశామని చెప్పుకొచ్చారు. గోరంతను కొండంత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.


**భట్టి సవాల్.. సిద్ధమన్న హరీష్**

అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు.

**ప్రివిలేజ్ మోషన్‌పై**

మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబట్టారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్ల బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు







చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే అలవాటులో పొరపాటు అనుకున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అబద్ధాలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. " అప్పుల విషయంలో ప్రభుత్వం చాలా క్లారిటీగా ఉంది. చేసిన అప్పులను దాచే పరిస్థితి లేదు. నిజాలు చెప్తే ప్రివిలేజ్ మోషన్ అంటే ఊరుకోవాలా? ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మైండ్ పోతుంది. ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించిన వాళ్లలో మార్పు రావడం లేదు. అప్పులు ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీష్ రావు సవాళ్ళ స్వీకరిస్తున్నాను చర్చకు నేను రెడీ" అని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్...**

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈరోజు నల్ల చొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్నంగా అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేస్తారా అంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు.

**ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు శాసనసభ ఆమోదం**

విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని, ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ బిల్లులపై ఎలాంటి చర్చ చేపట్టకుండా.. శాసనసభ ఆమోదం తెలిపింది. మూడు బిల్లులకు ఆమోదం అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. పర్యాటక రంగంపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# కందవాడ గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా

- కందవాడ గ్రామంలో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు
- సభ్యత్వ నమోదును ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి జెండా విష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని జెండా ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26 న భారతదేశంలోని కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 2024 డిసెంబర్ 26 నాటికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలోకి అడుగుపెట్టడం కమ్యూనిస్టుల గొప్పతనాన్ని చాటుతుందన్నారు. దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన కొనియాడారు. 99 సంవత్సరాలుగా ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయిన నిరంతరం పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామాలలో పార్టీ సభ్యత్వాన్ని పెంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్



సభ్యుడు కే రామస్వామి, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఆశా వర్కర్లు పద్మ, మీనాక్షి, కందవాడ గ్రామ కార్యదర్శి బండ ఎలీషా, సహాయ కార్యదర్శి ఎర్ర బీరప్ప, ఎర్ర యాదయ్య ఎర్ర గోపాల్, రాయిని యాదమ్మ, పద్మ, సత్తయ్య, పెంటయ్య, కారు కొండ యాదమ్మ, కారు కొండ సత్తయ్య, సుధాకర్ గౌడ్, బ్యాగరి బుచ్చయ్య, బ్యాగరి రామచంద్రయ్య, లలిత వెంకటమ్మ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ సైనికులరా రండి కదలి వెళ్దాం
- వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ (ప్రజాజ్యోతి):**



అమెరికాలో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు,మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు,విధ్వంసాల అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలి. ఈనెల 18 న బుధవారం రోజు ఉదయం 10.00 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారు తెలిపారు.నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణతో రాజ్ భవన్ వరకు చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,సీనియర్ నాయకులు పాల్గొంటారు.

# లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టడం అమానుషం...





-అన్నం పెట్టే రైతన్నలను జైల్లో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం....కార్పొరేటర్లు...

**కూకట్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నలను జైల్లో పెట్టి నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని కార్పొరేటర్లు సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ లు అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు విరుద్ధంగా నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ చౌదరి, రాజేష్ రాయ్, నాయకులు పవన్ కుమార్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, బొట్టు విష్ణు, రమణ, భాస్కర్ రావు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కు ఘనంగా స్వాగతం పలికిన కెపిహెచ్బి టిడిపి నాయకులు

**కూకట్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన తరువాత మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీకి విచ్చేసిన సందర్భంగా వెనిగండ్ల రాము కి స్థానిక తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జేఎన్టీయూ సర్కిల్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిగంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, చెరుకూరి రవి, కంకనంపాటి కృష్ణకిషోర్, ప్రసాద్, కొల్లూరి శ్రీను, మదన్ మోహన్, ఆర్ కె చౌదరి, పవన్ మార్ని, గొంది హేమాద్రి నాయుడు, శివ , అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలి

-స్విమ్మింగ్ కు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు
-స్విమ్మింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందించిన ... జిల్లా
-కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాకు చెందిన అబ్దుర్ రెహమాన్, అలియా ఫాతిమా అబ్దుల్ నజీర్ ఈనెల 6,7వ తేదీన భూపాలపల్లి లో జరిగిన 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం తన ఛాంబర్ లో వారిని అభినందిస్తూ విద్యార్థులకు మరిన్ని రాష్ట్ర జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో స్విమ్మింగ్ పూల్ లో నెలకొల్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టి ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ , జిల్లా చెందిన అబ్దుర్ రెహమాన్ , ఆలియా ఫాతిమా జాతీయస్థాయి ఎంపికైనందుకు టీఎన్జీవోస్ పక్షాన కృతజ్ఞతలు తెలుస్తున్నానని రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుంటున్నాను అన్నారు. విజయవాడలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనేందుకు వారికి కావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఉంటుందని ఆయన తెలియజేశారు.పిడి,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ సిమ్మర్స్ ను ప్రతిభావంతులుగా రానించడానికి చేస్తున్న కృషికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ కసిమ్ బేగ్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ అమూల్య, టి ఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్,వెంకటరెడ్డి, పిడి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కును కాపాడండి హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):


జనం కోసం (JANAM KOSAM)

President: Kasireddy Bhaskara Reddy

Date: 17-12-2024

To,
The Commissioner,
HYDRAA, Buddha Bhavan
Hyderabad, Telangana State.

సేరి లింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్ ఏపీహెచ్ బి ప్రభుత్వ లేఅవుట్ లో ఉన్న 1 ఎకరా 20 గుంటల పార్కు స్థలాన్ని కబ్జానుండి కాపాడాలని,పార్కును పుణరుద్ధరించాలని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. అంజయ్యనగర్ స.నెం. 134,135,136 లో ప్రభుత్వ ఏపీహెచ్ బి లేఅవుట్ లో ఎకరన్నర స్థలంలో పార్కు ఉందని, జీహెచ్ఎంసీ గతంలో నిధులను వెచ్చించి కాంపౌండ్ వాల్, బోర్డును కూడా ఏర్పాటు చేసిందని ఆయన హైడ్రా కమీషనర్ దృష్టికి తెచ్చారు. దాదాపు 100 కోట్లకు పైగా విలువగల ఈ స్థలంలో దొంగ పట్టాలు, రిజిస్ట్రేషన్ లు, అనుమతులు అవినీతికి పాల్పడి తీసుకున్నారని, అధికారులు అవినీతికి పాల్పడి పార్కులో అనుమతులు ఇచ్చారని 'జనం కోసం' కమీషనర్ దృష్టికి తెచ్చింది. శేరిలింగంపల్లి తహసీల్దార్ హైకోర్టులో వేసిన అఫిడవిట్ పార్కు స్థలం ఉందని ధృవీకరిస్తుందని, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా పార్కు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని జనం కోసం ఫిర్యాదు చేసింది. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని,పార్కును కాపాడాలని 'జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండ...

-శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...



కూకట్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :

అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న మధు గౌడ్ చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. మంగళవారం వారికి మంజూరైన (52,500/-) చెక్కును నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వర రావు తో కలిసి భాదిత కుటుంబ సభ్యులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం





-తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క.

-అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉందిలి- దరువు అంజన్న.

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి )

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి, ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని, అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని, మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు, "బతుకమ్మ అంటే కేవలం ఒక పండుగనే కాదని అది ఒక ఉద్యమమని" అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు, మనల మనకు తేడాలు వస్తే సర్దుకోవాలి, ఆ గండు చీమలు చూసి మనం నేర్చుకోవాలి, ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా, మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవడురా, అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలుగా : విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా :ఏపూరి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా : రమేష్ పోతుల, ఉపాధ్యక్షులుగా : అనిత కుమారి ప్రభాకర్, సురేష్, సహాయ కార్యదర్శులుగా: రాకేష్, నూతన్ కోశాధికారిగా : భాస్కర్ నాయక్,కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి, కుర్తి లింగన్న, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్ లను ఎన్నుకొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- చేవెళ్ల నగర కార్యదర్శి కురువ మహిపాల్
- చేవెళ్లలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):




ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ కళాశాల ముందు మంగళవారం ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను చేవెళ్ల నగర కార్యదర్శి కురువ మహిపాల్ ఆవిష్కరించారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం సాధ్యమనే ఉద్దేశంతో పనిచేస్తూ వివేక నందుని స్ఫూర్తితో అంబేద్కర్ ఆశ సాధనలో విద్యార్థులను జాతీయ వాదులుగా చేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూ ఎన్నో విద్యార్థి నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపడుతూ సామాజిక ఉద్యమాలను కూడా నిర్వహిస్తుంది అన్నారు. 43 వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్ 23 24 25 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో తెలంగాణలో నెలకొన్న విద్యా రంగా నిరుద్యోగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు నితీష్, కిషోర్, అరవింద్, మల్లేష్, శివ, గణేష్, అభి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ పరిశుద్ధ కార్మికులు ముందస్తు అరెస్టు

సంగారెడ్డి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మంగళవారం చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా పిలుపుమేరకు రాయికోడ్ మండలంలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికులు వెళుతుండగా స్థానిక పోలీసులు అదుపులో తీసుకొని అరెస్టు చేశారు. వారు మాట్లాడుతూ.. వెంటనే బకాయి వేతనాలను చెల్లించి, కనీస వేతనాలను పెంచి, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



# చెరువుల వద్ద గతంలో నిర్మించిన ఇండ్లను కూల్చబోము

**-భవిష్యత్తులో చెరువులు, కుంటలు, నాలాలు గాని ఆక్రమించి నిర్మించే కట్టడాలను ఉపేక్షించే ప్రసక్తే లేదు...**

**-కూకట్ పల్లి కాముని చెరువుని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్...**



**కూకట్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

చెరువులు కుంటలు నలాల వద్ద అక్రమంగా నిర్మించి నివాసముంటున్న ఇండ్లను కూల్చబమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. కూకట్ పల్లి కాముని చెరువుని హెచ్ఎండిఏ అధికారులతో కలిసి మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కూకట్ పల్లి మూసాపేట పరిధిలో ఉన్న కాముని చెరువుని హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో హెచ్ఎండిఏ అధికారులు హైడ్రా అధికారులు ఈ చెరువుని పరిశీలించారు. అక్కడ ఉన్న ఆటంకాల్ని తొలగించడానికి హైడ్రా సహకారం కావాలని హెచ్ఎండిఏ అధికారులు అడగటంతో ఆయన కాముని చెరువుని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ గతంలో అక్రమంగా నిర్మించిన, సక్రమంగా నిర్మించిన నిర్మించి నివాసం ఉంటున్న పేదలని కదిలించబోమని, భవిష్యత్తులో చెరువులు గాని కుంటలను గాని నాలాలు గాని ఆక్రమించి నిర్మించే కట్టడాలను వారు ఎంత పెద్దవారైనా, చిన్నవారైనా కూల్చివేస్తామని ఇప్పటికే ఇక్కడ చెరువుని అనుకోని నిర్మించిన కట్టడాలని కదిలించబోమని ఆయన చెప్పారు. దీంతో స్థానికులంతా ఇప్పటివరకు భయభ్రాంతులకు గురై ఎప్పుడు హైడ్రా కులుస్తుందో అన్న భయంతో ఉన్న స్థానికులు రంగనాథ్ హామీ ఇవ్వడంతో స్థానికులు హైడ్రా కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

**- పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి**

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**- పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్**




చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):

అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల డివిజన్ పిడిఎస్ యు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో గురుకులాలలో, మైనార్టీ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అడుగుతున్నా పిడిఎస్ యు విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ వల్ల ఎంతోమంది విద్యార్థిని,విద్యార్థులు బాధపడుతూ ఉన్నారని దానితోపాటు హాస్టల్లో విద్యాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల హాస్టల్లో మౌలిక వసతుల సమస్యలు నెలకొని ఉన్నాయని కనీసం ఏ ఒక్క హాస్టల్ని కూడా సందర్శించడం లేదని ఇది విద్యాధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించే వరకు పిడిఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిలో పి డి ఎస్ యు అశోక్, ప్రభాస్ తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ ట్యాక్సీ డ్రైవర్ విశ్వనాథ్ శెట్టి రోడ్డుకు ప్రమాదం

**- డివైడర్ పై ఉన్న ఎలక్ట్రిక్ పోల్ కు ఢీకొన్న టవేరా**

**- సకాలంలో స్పందించిన షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై రవీందర్ నాయక్ తదితర సిబ్బంది**

**- సంఘటనా స్థలంలో బాధితులని ట్రాఫిక్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు**




**నందిగామ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**

సెల్ఫ్ డ్రైవింగ్ లో నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ డివైడర్ పై ఉన్న ఎలక్ట్రిక్ పోల్ కు ఢీకొన్న సంఘటనలో టవేరా I లో ప్రయాణిస్తున్న టాక్సీ డ్రైవర్ విశ్వనాథ్ శెట్టికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం రాయికల్ టోల్ ప్లాజా సమీపంలో షాద్ నగర్ నుండి జడ్చర్ల వైపు వస్తున్న పట్టణానికి చెందిన టాక్సీ డ్రైవర్ విశ్వనాథ్ శెట్టి (55) సెల్ఫ్ డ్రైవింగ్లో ఫోన్ మాట్లాడుతూ వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని స్థానిక ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అక్కడే రోడ్డుపై వాహనాల తనిఖీలు చేపడుతున్న స్థానిక ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ఎస్సై రవీందర్ నాయక్ వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రుడు విశ్వనాథ్ శెట్టికి సాయం చేశారు. వెంటనే విశ్వనాథ్ ని ట్రాఫిక్ పోలీస్ వాహనంలో తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. సిఐ చంద్రశేఖర్ ఎస్సై రవీందర్ నాయక్, సిబ్బంది ఎల్లాగౌడ్ మురళి దీపక్ సంతోష్ వాలంటీర్ నర్సింగ్ రాథోడ్ తదితరులు డ్రైవర్ విశ్వనాథ్ శెట్టికి సహాయం చేసి ఆసుపత్రికి తరలించడంతో అక్కడ స్థానికులు పోలీసుల సమయస్ఫూర్తికి అభినందించారు.

# ఈ నెల 23న జరిగే రైతు దినోత్సవంను జయప్రదం చేయండి

**-రైతు దినోత్సవం ఆహ్వాన గోడపత్రిక విడుదల**

**-ఈ కార్యక్రమానికి రైతులందరూ ఆహ్వానితులే**

**-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్**





**సంగారెడ్డి , డిసెంబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య ప్రధాన కార్యాలయం లో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్ అధ్యక్షతన మంగళవారం రైతు దినోత్సవం కార్యక్రమం గురించి డిసెంబర్ 23 నాడు సంగారెడ్డి పోతిరెడ్డి పల్లి చౌరస్తా నందు రైతు వేదిక లో చేయు కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. అనంతరం రైతు దినోత్సవం కార్యక్రమం ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ కార్యక్రమం కు సంబందించిన గోడ పత్రిక ను విడుదల చేయడం జరిగింది. గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం రైతు నాయకులు కొత్లపూర్, వల్లూర్, ఇరిగిపల్లి , చింతలపల్లి , కల్పవూర్ , గ్రామాలలో తిరిగి రైతులకు కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది . రైతులంతా భారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం వెంకట్రావు, శివయ్య, జ్ఞానోభా , కుమార్ ,రాంరెడ్డి, నందు బీక్షపతి, నారాయణ్ రెడ్డి , శేఖర్ ధనంజయ, వరదప్ప , మల్లికాను శెట్టి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి , మల్లప్ప , రాజు , శివానంద లింగం పాండయ్య, నర్సింలు, ఈశ్వరప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్**

**- ఊరెళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ**



**చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం ఉరేళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 14 వేల రూపాయల విలువైన స్టడీ మెటీరియల్ ను గ్రామం మాజీ సర్పంచ్ జహంగీర్ తో కలిసి అందజేశారు. మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత స్థానానికి చేరుతారని ఏకాగ్రతతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ప్రతిరోజు స్నాక్స్ అందజేయాలని దానికి అయ్యే ఖర్చును తాము భరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు మొహమ్మద్ అక్బర్, రాఘవేందర్, నర్మద, సుహాసిని, ప్రసన్న లక్ష్మి, వల్లి కుమారి, యాదగిరి, గ్రామం మాజీ ఉపసర్పంచ్ సునుగంటి విట్టలయ్య తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల రైతుల అక్రమ కేసులు ఎత్తివేయాలి: కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం న మన శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నానక్ రాంగూడ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరకు తన కార్యకర్తలతో కలిసి రైతులకు బేడీలు వేసిన ఫొటోలతో కూడిన ప్లకార్డులతో నినాదలు చేస్తూ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కార్యక్రమంలో సాయిబాబా మాట్లాడుతూ లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి,లేదంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు చేయక తప్పదన్నారు.తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో రైతులు ఎ రోజు ఇబ్బంది పడలేదు దేశానికి అన్నం పెట్టె రైతులకు బేడీలు వేయడం అమానవియం.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతులని విడుదల చేయకపోతే పరిస్థితులు మరింత దారుణంగా అవుతాయి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, జంగయ్య యాదవ్,సతీష్ ముదిరాజ్, దారుగుపల్లి నరేష్,అంజమ్మ, నాగపూరి అశోక్ యాదవ్, జగదీశ్, యాదగిరి, నారాయణ, రమేష్ గౌడ్,శ్రీనివాస్,మధు,సుదర్శన్,నరేష్ సింగ్, సాయిబాబా,రమేష్ గౌడ్, ఖాదర్ ఖాన్, మక్ బూల్,అలీం,తాహెర్, బురాన్, బాలమణి, మొహమ్మద్ అజిజ్,సయ్యద్ అజిజ్,మాధవి,మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుద్ధాగు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**- వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన ఆర్ఎంపి వైద్యుడు బేగారి వినోద్ కుమార్**



**చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధి తల్లారం అనుబంధ గ్రామం దుద్దాగులోని ఎబ్రోన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బేగరి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన అనంతరం దుద్దాగు గ్రామంలోని వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కుల మతాలకతీతంగా అందరూ ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తిమోతి, హనోక్. హిమనేయులు, కిషన్, సింగర్ పూజిత, గ్రామస్తులు, నర్సింలు, రత్నమయ్య, రాజ్యయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్ పేట్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ కు సిపిఐ నాయకుల విజ్ఞప్తి**

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి)**

పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతూ మున్సిపల్ నిధులు దుర్వినియోగపరుస్తూ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భర్త చామ విజయ శేఖర్ రెడ్డి కను సన్నల్లో పనిచేస్తున్న పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు మంగళవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ను ఆమె కార్యాలయంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో గత ఎనిమిది నెలల క్రితం సర్వేనెంబర్ 233 నుండి 237 వరకు గల సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా గోదాముల నిర్మాణాన్ని చేపట్టారని, అక్రమంగా నిర్మించిన ఈ గోదాములపై చర్యలు తీసుకోవాలని గతంలో తమరికి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమరి ఆదేశాల మేరకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి గోదాము యజమానులు తమ వ్యాపారాలు యధావిధిగా కొనసాగించేందుకు సహకరించారన్నారు. విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా పుట్టగొడుగుల అక్రమ భవనాలు గోదాములు నిర్మిస్తున్న వ్యక్తులపై లోపాయి కార ఒప్పందం కుదుర్చుకొని మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా నష్టం రావడానికి



కారణమవుతున్నారన్నారు. గుంటూరు గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 185లో సుమారు 95 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల నుండి వైస్ చైర్మన్ కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమి రోడ్డుకు 40 ఫీట్ల రోడ్డును వేయడం జరిగిందని, వేసిన రోడ్డుకు మున్సిపల్ కౌన్సిల్లో తప్పుడు తీర్మానం చేయించి ఆ రోడ్డుకు 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో ఉన్న వ్యవసాయ బావికి రోడ్డు వేయుటకు కమిషనర్ సహకరించారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మార్గంలో ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న రోడ్డును తొలగించి చెరువును కాపాడాలని, అక్రమ గోదాముల నిర్మాణం, బహుళ అంతస్తుల నిర్మాణాలపై విచారణ జరిపి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్మన్ ను విధుల నుండి తొలగించి, టౌన్ ప్లానింగ్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## విశ్వ శాంతికై 21 నుండి 31 వరకు 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3'

**-పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి**

**ముషీరాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

విశ్వ శాంతిని కాంక్షిస్తూ డిసెంబర్ 21 నుండి 31 వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం-3 కార్యక్రమం నిర్వహిస్తున్నామని ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు నగరంతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వ శాంతికి, సకల ప్రాణి కోటి రక్షణకై పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీని పత్రీజీ స్థాపించారని అన్నారు. ధ్యానానికి సంగీతాన్ని జోడించిన పత్రీజీ ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ధ్యాన ప్రచారం చేశారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి వరల్డ్ మెడిటేషన్ డేగా డిసెంబర్ 21ను ప్రకటించడం అదే రోజు ధ్యాన మహా యాగం ప్రారంభం కావడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ధ్యానులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందన్నారు. భూమి మీద శాంతి రావాలి అంటే ప్రతీ ఒక్కరూ ధ్యానం చేయాలనేది పత్రీజీ లక్ష్యం అన్నారు. కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి 10 లక్షల మంది ధ్యానులు పాల్గొననున్నారని, వారికి ధ్యాన అన్న ప్రసాదం 12 రోజులు జరుగుతుందన్నారు. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని 11 రోజుల పాటు 225 గంటల



అఖండ ధ్యాన మహాయాగం జరగనుందని వివరించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన యాగం 21న సా. 5 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. సంగీత ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, పత్రీజీ వీడియో సందేశం, సత్సంగాలు, సాంస్కృతి కార్యక్రమాలు, ఆట లు, పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు జగదీష్ బాబా, జ్ఞాన వత్సల స్వామి, ఎర్రాప్రగడ రామకృష్ణ, శ్రీ దాజీ, శ్రీధర్ స్వామి నిత్తై సేవిని దేవి, నిత్య విద్యానంద భారతి, బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, మదన్ గుప్తా, స్వామి సిద్ధ యోగేశ్వర యోగిలతో గురు సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ బుద్ధ, సేత్ బాలకృష్ణ, మారం శివ ప్రసాద్, నిర్మల, సాంబశివరావు, దూళిపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ తో మహీంద్రా ఫైనాన్స్ భాగస్వామ్యం

**ముషీరాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

భారతదేశ జనరల్ ఇన్సూరెన్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ అయిన మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా ఫైనాన్స్ మధ్య కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా, మాగ్మా హెచ్ డిఐ మహీంద్రా ఫైనాన్స్ వినియోగదారులకు మోటార్, నాన్-మోటార్ విభాగాల్లో అనుకూలీకరించిన ఇన్సూరెన్స్ ఉత్పత్తుల ప్యాకేజీని అందిస్తుంది. ఈ ఒప్పంద సంతక కార్యక్రమంలో మహీంద్రా ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాహుల్ రిబెల్లో, మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాజీవ్ కుమారస్వామి సహా ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# లగ చర్ల రైతులను విడుదల చేయాలి





**- రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు**
**- రైతులకు సంకెళ్లు వెయ్యడం బాధాకరం**
**- చెవెళ్లలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

**చేవెళ్ల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులను జైలో నిర్బంధించినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నియంతత్వ ధోరణి విడనాడి రైతులను రక్షించాలని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. ముఖ్య మంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్ప జెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ చేయడం చాలా బాధాకరమని రైతులకు సంఖ్యలు వేయడం ఏంటని రైతులపై నమోదైన అక్రమ కేసులో నెత్తివేసి వెంటనే విడుదల చేయాలని రైతులను వేధించడం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి ఉరడి రాంప్రసాద్, మహేందర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ చారి,ఎలన్న మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, షేక్ ఆరిఫ్ మియా, సీనియర్ నాయకులు శేరి రాజు, గ్రామ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, తోట శేఖర్, మాణిక్య రెడ్డి, మహేందర్, శ్యామ్ రావు, సత్తయ్య, మూకరం రాజు ,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలు వైఎస్ షర్మిల ఏపీటీపీసిసి అధ్యక్షురాలు జన్మదిన సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ శేరి సతీష్ రెడ్డి హాజరై పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షేర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ షర్మిలమ్మ వైయస్సార్ అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా గవర్నమెంట్ ఏర్పడేలాగా ఫైట్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా ఎన్ డి ఏ కూటమి ఇచ్చిన వాగ్దానాలను ఒకటి కూడా అమలుపరచలేని విధంగా ఉన్నాయని అన్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటి నెరవేర్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి చెప్పేదే చేస్తాం, చేసేదే చెప్తాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని షర్మిలమ్మ కు మరో మరో జన్మ దిన



శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఏపీటీపీసీసీ కాసరగడ్డ నాగార్జున, కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధికార ప్రదినిది కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మ, రామకృష్ణారెడ్డి, బాబురావు (కె. బి.ఆర్), నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, నాగదేవత ఆలయ క్యాలెండర్ ఆవిష్కరించిన

**- శ్రీ స్వామి రామానంద ప్రభుజీ**
**-శ్రీ సాయి దత్త పీఠాధిపతులు**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ లోని,శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ,నాగదేవత ఆలయ క్యాలెండర్ను బొమ్మలరామారం లోని తన ఆశ్రమంలో ఆవిష్కరించారు, శ్రీ స్వామి రామానంద ప్రభుజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలను సుఖ శాంతులతో ఉండే విధంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, నాగదేవత ఆలయ ధర్మకర్త, మేకల నాగేష్ పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో గడ్డి ట్రాక్టర్ దగ్ధం..!

**-గ్రామస్తులు స్పందించడంతో తప్పిన పెను ప్రమాదం**

**నందిగామ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**





నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో గడ్డి ట్రాక్టర్ వెళ్తుండగా కరెంటు వైర్లకు తగలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన గ్రామస్తులు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు. గడ్డి ట్రాలీ పూర్తిగా దగ్ధమైంది. రంగాపూర్ యువకులు స్పందించి మంటలు ఆరిపారు, దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు ఆకుల జ్ఞానేశ్వర్, కల్వకోల్ శేఖర్, తోట రమేష్, కల్వకోల్ హనుమత్ తదితరులు పాల్గొన్నారు స్పందించారు.

# జంగయ్య మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు



**(ప్రజాజ్యోతి డిసెంబర్17/తలకొండపల్లి)**

తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి జంగయ్య యాదవ్ మృతి చెందడంతో వారి స్వగ్రామం వెల్జాల్లో నిర్వహించిన దహన సంస్కారాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ ఛైర్మెన్ యాట నర్సింహ,మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, కేశంపేట్ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ లు దశరథ్ నాయక్,పత్యానాయక్,నాయకులు వెంకట్ రెడ్డి,కూన రవి, అర్జున్ రావు, మనోహర్ రెడ్డి,బోస్ వెంకటయ్య,లింగం గౌడ్,విజయ్ రెడ్డి,బాల కుమార్ గౌడ్,మోహన్ లాల్,నరేందర్ గౌడ్,ఆయా గ్రామ మాజీ సర్పంచ్ లు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జాతీయ పెన్షనర్ దినోత్సవం



**జహీరాబాద్, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ అధ్వర్యంలో జాతీయ పెన్షనర్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సంఘ అధ్యక్షులు గడ్డం జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా నర్సింహచారి ఎస్టిఓ జహీరాబాద్ పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల గురించి మాట్లాడుతూ ఏ విశ్రాంత ఉద్యోగి ఇబ్బంది లేకుండా కార్యాలయం కూడా అవసరం లేకుండా పనులు చేస్తూ వస్తున్నామని సంఘం ద్వారా సూచనలు, సలహాలు తీసుకోవడం వారిద్వారా ఎవరు కార్యాలయంనకు వచ్చిన మళ్లీ రావాల్సిన అవసరం లేకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుంది. సంగమేశ్వర్ పెన్షనర్ డే గురించి మాట్లాడుతూ పెన్షన్ మన హక్కు అని అందరు సంఘటితంగా ఉండాలని అన్నారు. అధ్యక్షులు గడ్డం జనార్దన్ మాట్లాడుతూ మనకు రావాల్సిన డి.ఏ మరియు పిఆర్ సి,హేల్త్ కార్డులను అన్ని కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు మాట్లాడుతూ 31 మార్చి 2025 వరకు అందరు లైఫ్ సర్టిఫికెట్ సబిమిట్ చేయడం, జనవరి 2025 నుండి మనకు రావాల్సిన డి.ఏ 17 విడుతలుగా వస్తుంది అని సంఘ సభ్యులకు సంఘ విశిష్టత,సివిపి 11 సంవత్సరాల 3 మాసలైన వారి కి సివిపి లేకుండా పెన్షన్ వస్తుంది అని సంఘ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, సందేహాలను నివృత్తి చేయండి జరిగింది. కార్యక్రమంలో జి.చంద్రశేఖర్ మాట్లాడి, పెన్షన్ ర్ డే పై కవితలు చెప్పారు. విశ్రాంత ఉద్యోగులు టి.గోపాల్ రెడ్డి సౌజన్యంతో బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు సన్మానం ఈ క్రింది వారికి చేయడం జరిగింది. సన్మాన గ్రహీతలు గొపాల్ రెడ్డి, సంగమేశ్వర్, వీరన్న, చంద్రశేఖర్, రాఘవేంద్రరావు, నర్సింహులు, నిజానంద్, బిచ్చయ్య, బి.దశరథ్, భేండి రాచప్ప, ఉస్మాన్ అలీ, ఆనంద్, రాచమ్మ, మహమ్మద్ ఇస్మాయిల్, లాల్ మహమ్మద్, మహమ్మద్ సిద్ధిఖీ, గులాం హైమద్, సంగ్ శెట్టి, అనంతయ్య శాలువా, పూలదండలతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజు, కోశాధికారి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు జి.చంద్ర శేఖర్, బాగా రెడ్డి, ఎస్. నర్సింహులు, మహబూబ్ గౌరి మరియు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సంగారెడ్డి లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

**-తరలివెళ్లిన దివ్యంగులు**

**జహీరాబాద్, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవంలో జరిగిన కార్యక్రమనికి జహీరాబాద్ నియోజకవర్గం నుండి వివిధ మండలలా నుండి ప్రపంచ దివ్యంగుల దినోత్సవంకు జహీరాబాద్ నుండి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సింలు ఉపాధ్యక్షురాలు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసీమ జహీరాబాద్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి శివ లీలా, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంత ఇంటి కలను నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం





**-ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలతో సర్వే జరగాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 17,**

అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.మంగళవారం కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి గ్రామంలో ఎంపిడీవో తో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీ లించేందుకు చేపట్టిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి (3500) చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూనుకుందన్నారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, సర్వే నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అభివృద్ధి అధికారి కృష్ణవేణి , ఏపీవో మైపాల్ రెడ్డి, కార్యదర్శి,సంబంధిత సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట లో ఉచిత వైద్య శిబిరం



**-జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో**

**(ప్రజాజ్యోతి ) డిసెంబర్ 17,**

శివ్వంపేట మండల కేంద్రంలో పేదవారికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో సి.ఎం.ఆర్ హాస్పటల్ కండ్లకోయ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు,శివ్వంపేట మండల కేంద్రం హనుమాన్ నగర్ కాలనీలో గల ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చా నాయక్,జి.యం.ఆర్ హెచ్.టి.ఏం.ఎస్ మేనేజర్ ప్రవీణ్ కుమార్,జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ హాజరయ్యారు,జి.యం.ఆర్ హెచ్.టి.ఏం.ఎస్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శివ్వంపేటలోని సుమార్ 140 మందికి అవసరమైన రక్త మరియు షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి నిపుణులైన వైద్యులచే మందులు ఇవ్వడం జరిగినది అని తెలుపడం జరిగినది.అంతేగాక ఆధునిక వైద్యం అవసరమైన వారిని రెండు రోజులలో బస్ సౌకర్యం ఉచితంగా కల్పించి సి.యం.ఆర్ హాస్పిటల్ నందు వైద్యం అందించడం జరుగుతుంది అని తెలుపడం జరిగినది.శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ప్రజలకు ఇలాంటి సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు,జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత ఖరీదైన వైద్యం గురించి హాస్పిటల్ చుట్టూ తిరగడం కంటే ఆరోగ్యకరమైన అలవాట అలవర్చుకోవడం,పరిశు భ్రమైన ఆహారం తినడం,రోజు వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులైనటువంటి సాయి శ్రీ,ప్రవీణ్ ప్రతి వ్యక్తిని నిశితంగా పరిశీలించి వ్యాధి నిర్ధారణ చేయడం జరిగింది,వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన ఆహారము,జాగ్రత్తలు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బాలచంద్రం,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద, ఉపాధ్యాయురాలు అరుణ,సి.యం.ఆర్ హాస్పిటల్ సిబ్బంది,వాలంటీర్,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

**– మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు మెదక్ పట్టణంలో దయార వీధిలోఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాలలు వేసిన మెదక్ మాజీ, ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఎమ్మెల్సీ.శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు.. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వినతి పత్రం సమర్పించామని పేర్కొన్నారు లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి.. జైలులో పెట్టడం సరైనది కాదన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ప్రజలు నిలదీయాలన్నారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ.. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమానవీయ, అణచివేత ధోరణిని నిరసిస్తూ. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి.. జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. రైతు లేనిది రాజ్యం లేదన్నారు. రైతులకు



బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు... ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు,కో కన్వీనర్ లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ కొట్టాల.విశ్వం, వంజరి.జయరాజు,భీమరి. కిషోర్,ఆర్కే శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ.మల్లేశం,రాజు, చంద్రశేఖర్ గౌడ్, శంకర్, సంగ. శ్రీకాంత్, కిష్టయ్య, కిషన్,గట్టేష్,మ్యాకల. సాయిలు, రామచంద్రరెడ్డి, సాప. సాయిలు, శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రాథోడ్, షాకీర్,ప్రభాకర్, లక్ష్మణ్,ముకుందాం, దశరథం,మహేష్,కిరణ్ భువన్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో పార్టీ బిజెపి దేశ వ్యతిరేక పార్టీ

**-మాయమాటలతో మోసం చేసేది టిఆర్ఎస్ బిజెపి లు**

**-అన్ని మతాలకు సమానంగా సహకరిస్తాం**

**-మెదక్ ఎమ్మెల్యే ను చూసి భయపడుతున్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలు**

**-తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్**

ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 17

బిజెపి బీఆర్ఎస్లకు కాంగ్రెస్ పార్టీ విమర్శించే ఏమాత్రం హక్కు లేదని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రమంతా అప్పులు చేసి రాజకీయంగా తప్పులు చేసి ప్రజల చేతుల్లో చిత్తుగా ఓడిపోయిన బి ఆర్ఎస్ కు బుద్ధి రావడం లేదని అన్నారు అధికారం లేకుండా ఒక సంవత్సరం కూడా ఉండ లేకుండా ప్రజల సొమ్మును దోచుకున్న బి ఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన అన్నారు తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులు ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ మిత్తిలు వడ్డీలు కడుతున్న అన్నారు బిజెపి పార్టీ క్రైస్తవులకు పండుగలకు ఇస్తున్న ప్రభుత్వపు సౌకర్యాలను ప్రశ్నించడం అవివేకమన్నారు రాష్ట్రంలో అన్ని మతాలకు ప్రభుత్వము సమాన దృష్టితో చూస్తుందన్నారు సిక్కులకు ఈసాయిలకు అలాగే అన్ని మతాల వారికి సమాన సౌకర్యాలు అందిస్తామని ఆయన అన్నారు దీన్ని ప్రశ్నించడానికి బిజెపికి ఏ మాత్రం హక్కు లేదన్నారు మత తత్వ పార్టీగా బిజెపి వ్యవహరిస్తుందన్నారు బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అందరికీ బైకులు ట్రాక్టర్లు ఇస్తామన్న మాట









ఏమైందని ఆయన ప్రశ్నించారు బిజెపి మోడీ ప్రతి ఒక్కరికి 15 లక్షలు జమ చేస్తామని ఇచ్చిన మాట ఎక్కడికి పోయింది అన్నారు తప్పులన్నీ తమ వద్ద ఉంచుకొని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరికనేది లేదన్నారు ప్రజల కోసం దేశం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోనాపూర్ ప్రాథమిక వ్యవసాయ కమిటీ సభ్యులుసిద్ధ రాములు జిల్లా సేవల అధ్యక్షుడు వ జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-బి ఆర్ ఎస్ నాయకుల డిమాండ్**

కొల్చారం (ప్రజాజ్యోతి )



నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపుతు అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ సాయిని సిద్దిరాములు, మాజీ సర్పంచ్లు కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, గౌరి శంకర్, రాజేష్, గొల్ల శేకులు, దుర్గయ్య, సురేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఏకరూప దుస్తులను అందచేసిన నవీన్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 17

సీఎం కప్ మండల స్థాయి ఖో-ఖో పోటీలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీకి వెళ్లిన శివ్వంపేట మండల ఖో- ఖో జట్టుకి,15 మంది కి ఏకరూప దుస్తులు ( జెర్సీ డ్రెస్ లు ) అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ , రాష్ట్రం లో క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు,క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండల స్థాయి క్రీడాకారులకు ఏకరూప దుస్తులు అందించడం జరిగింది అని చెప్పారు.క్రీడాకారులకు భవిష్యత్తులో ఎలాంటి సహకారం అందించడానికి అయిన సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ నవీన్ గుప్త అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# వినూత్నమైన ఆలోచనతో విద్యార్థులు గీసిన చిత్రాలు



మెదక్ (ప్రజాజ్యోతి )

ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా రెడ్కో ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేళిఘణపూర్ నందు 6 నుంచి 10వ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇంధన పొదుపు గూర్చి చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలునిర్వహించారు.సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని చిత్రలేఖనంతో పాటుగా ఇంధన పొదుపు గూర్చివ్యాసరచన రాయడం జరిగింది. వినూత్నమైన ఆలోచనలతో విద్యార్థులు గీసిన చిత్రాలు అలరించాయి. వ్యాసరచనలో మూగ అక్షయ, గంగోత్రి, లక్ష్మినివాస్ చిత్రలేఖనంలో నందిని, సహర్షిని, లాస్యప్రియ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ వేణుగోపాల్, వినయ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

అందోలు, డిసెంబర్17 (ప్రజాజ్యోతి):



మృతి చెందిన గోపాల్(ఫైల్)

ప్రమాదంలో గాయపడి మృతి చెందిన గోపాల్ అంత్యక్రియలకు బిజెపి పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ ఆర్థిక సాయం అందజేసారు.

అందోల్ – జోగిపేట మున్సిపాలిటీ 12 వార్డు కు చెందిన బందిగి గోపాల్(62), 4 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మరణించాడు. విషయం తెలుసుకున్న జోగిపేట బిజెపి పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. అందరితో కలుపుగోలుగా ఉండే గోపాల్ మృతి చెందడం బాధాకరమని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు.

# ఆన్లైన్. లోన్ యాప్ వేధింపులకు యువకుడు ఆత్మహత్య

ప్రజా జ్యోతి రామయంపేట్ డిసెంబర్ 17



రామాయంపేట మండలంక్కాట్రియాల గ్రామానికి చెందిన మద్ది గంగాధర్ తండ్రి కిషన్ వయసు (31) సంవత్సరాలు, కులం ముదిరాజ్,వృత్తి రీత్యా మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ గా గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు.అతనికి మనీష్ నాలుగు సంవత్సరాల కొడుకు మరియు నిహార్ రెండు సంవత్సరాల కొడుకులు ఉన్నారు.మృతుడు గంగాధర్ లోన్ యాప్స్ ద్వారా ఆన్లైన్ లో 1,20,000 సంవత్సరం క్రితం అప్పు చేయగా వారి కుటుంబ సభ్యులు అప్పు చెల్లించారు.ఆ తర్వాత అతడు మళ్లీ లోన్ యాప్స్ ద్వారా మూడు లక్షల అప్పు చేసి వాటిని తీర్చలేక మనస్థాపం చెంది తేదీ:15-12-2024 నాడు మధ్యాహ్నం రెండు గంటలకి అక్కన్నపేట అడివిలో గడ్డి మందు తాగగా అతన్ని వారి కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రి తీసుకెళ్లి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి నిన్న రాత్రి 9 గంటలకు అడ్మిట్ చేశారు. అక్కడ మృతుడు చికిత్స పొందుతూ నిన్న తేది:16-12-2024 నాడు రాత్రి పదిన్నర గంటలకు చనిపోయినాడు.మృతుని తమ్ముడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట పోలీసులు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ దుబ్బాక మండల నూతన అధ్యక్షుడిగా ఇస్తారిగళ్ల స్వామి ఎన్నిక

దుబ్బాక,ప్రజా జ్యోతి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దుబ్బాక మండల నూతన అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన ఇస్తారిగళ్ల స్వామి ఎన్నికైనట్లు ఏమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి శ్రీనివాస్,ఇస్తారిగళ్ల ఎల్లం తెలిపారు.అధికార ప్రతినిధిగా దుబ్బాక బాబు,ఉపాధ్యక్షులుగా జనగామ నవీన్,బెల్లె రమేష్ లతో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురున్నారు.

# అమిత అట్టహాసంగా ప్రారంభమైన అభయాంజనేయ స్వామి ఉత్సవాలు





-ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

-అన్నదానం యాగం ప్రసాద వితరణ ఊరేగింపు కార్యక్రమం

-కార్యక్రమంలో మాజీ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పూజలు

-హనుమాన్ స్వాములు నిరంతర రామ నామ జపం

ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 17

రామాయంపేట పట్టణంలో గత సంవత్సరం నిర్మించిన హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి అంకురార్పణ కార్యక్రమంలో అనంతరం మంగళవారం శ్రీ సీత రామస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వాహకులు వేద పండితుల తో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉదయం నుండి స్వామివారి కల్యాణానికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారామస్వామి కళ్యాణం పురోహితుల సమక్షంలో భక్తుల ముందు ఘనంగా నిర్వహించారు హోమం నిర్వహించి అనంతరం హనుమాన్ స్వాముల చేత నిరంతర రామ నామ స్మరణ కార్యక్రమం కొనసాగింది అన్నదాన కార్యక్రమం అనంతరం సాయంత్రం స్వామివారిని పల్లకి ఊరేగింపు ఆలయం నుండి పట్టణ పురవీధులలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాజవాడ నాగరాజు స్వామివారికి ఘనంగా పూజ నిర్వహించారు మూడు రోజుల ప్రథమ వార్షిక కార్యక్రమం బుధవారంతో ముగుస్తున్నదని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని





హనుమాన్ సేవాసమితి గురుస్వామి బక్కన్న గారి లాల గౌడ్ స్వామి కోరారు ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హనుమాన్ స్వాములు పాల్గొని రామనామ స్మరణతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

## లాగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

-డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

-బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి



దుబ్బాక,ప్రజా జ్యోతి

రాష్ట్రంలో రైతులను ఖైదీలు గా చిత్రకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే క్షమాపణ చెప్పి,వారిని వెంటనే విడుదల చేయాలి అని బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి అన్నారు , బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపల్ చెల్లాపూర్ రెండవ వార్డ్ లో డాక్టర్ బి, ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశామని అన్నారు.... ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు దుబ్బాక రవి, బి ఆర్ఎస్ నాయకులు నర్సింలు, కిష్టయ్య, లచ్చయ్య, నర్సింలు, మల్లయ్య, నిఖిల్, కిషన్,రాజు,నరేష్, రవి, బాలు పాల్గొన్నారు

# రామ నామం అమోఘమైనది, అజేయమైనది

– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

రాయపోల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి



ధనుర్మాసంలో వచ్చే పునర్వసు నక్షత్రం శ్రీరాముడు జన్మించిన నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం నాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామం అమోగమైనది, అజేయమైనది, అజరామరమైనదన్నారు. శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. అటువంటి రామ నామాన్ని ప్రతి ఒక్కరు ప్రతిరోజు స్మరించి లిఖించాలని కోరారు. శాశ్వతమైంది నామం రామనామం అక్కటే అన్నారు.

# డిసెంబర్ 22న పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**చిన్నకోడూర్, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలోని పట్టు రైతుల సమ్మేళనం డిసెంబర్ 22న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలంగాణ పట్టు రైతుల సంఘం రాష్ట్ర బాధ్యులు మూడ్ శోభన్ అన్నారు. మంగళవారం మండల పరిధి చంద్లాపూర్ గ్రామంలో పట్టు రైతులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. మల్బరీ పంటల సాగు ప్రోత్సాహం కరువైందని, రానురాను పంట విస్తీర్ణం పడిపోతుందని, పంట దిగుబడి, లాభనష్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో మల్బరీ సాగుకు రైతులు ఆసక్తి చూపడం లేదని అన్నారు. ఉద్యానవన శాఖలో విలీనం చేసిన తర్వాత సెరికల్చర్ నిరాదరణకు గురైందని ఆన్నారు. సెరికల్చర్లో రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తరణ అధికారులు లేకపోవడం కారణంగానే సాగు విస్తీర్ణం తగ్గిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పట్లో మంత్రి హరీశ్‌రావును కలిసి పట్టుకు మద్దతు ధర కల్పించాలని .రైతులు కోరగా కిలోకు రూ. 75 ఇన్సెంటివ్ ఇస్తామని హామీ ఇచ్చారు. అలా ఆరు నెలల పాటు ఇచ్చారు. తర్వాత ఇవ్వడంలేదని ఆన్నారు. గత ప్రభుత్వం రైతులు ఆందోళన చేస్తామని హెచ్చరించడంతో రూ. రెండు కోట్లు ఇవ్వడం జరిగింది. మిగతా ఇన్సెంటివ్ డబ్బులు ఇవ్వాల్సి ఉందని అన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం నిర్మించే షెడ్ల నిర్మాణానికి. రాష్ట్రం వాటా అందడం లేదు. షెడ్డు నిర్మాణం రూ. 4లక్షలతో నిర్మించాల్సి ఉంటే, అందులో రూ. 2లక్షలు కేంద్ర ప్రభుత్వం, లక్ష



రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం, లక్ష రూపాయలు రైతు వాటాగా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు చెల్లిస్తున్నా రాష్ట్రం వాటా రావడం లేదని తెలిపారు. పట్టు పరిశ్రమలో అనుసరించాల్సిన పద్ధతులు, మెలుకువలు, పరిష్కార మార్గాలపై చర్చ ఉంటుందని తెలియజేశారు. సదస్సులో ముఖ్య అతిథిగా ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దండ రాజిరెడ్డి,సెరికల్చర్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ లత , హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోల ఐలయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి, పట్టు రైతులు నర్సింహులు, కే ఐలయ్య, నాగేందర్ రావ్, పి శ్రీనివాస్ గౌడ్, టి మల్లయ్య, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం




**-తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క**

**-అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉంది**

**-ఓయూ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న**

**రాయపోల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి, ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని, అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని, మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు అంటే కేవలం ఒక పండుగనే కాదని అది ఒక ఉద్యమమని అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు,మనల మనకు తేడాలు వస్తే సర్దుకోవాలి, ఆ గండు చీమలు చూసి మనం నేర్చుకోవాలి, ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా, మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవదురా, అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గౌరవ అధ్యక్షురాలుగా విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా ఏపూరి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా , రమేష్ పోతుల, ఉపాధ్యక్షులుగా , అనిత కుమారి ప్రభాకర్, సురేష్, సహాయ కార్యదర్శులుగా,రాకేష్, నూతన్ కోశాధికారిగా ,భాస్కర్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి, కుర్తి లింగన్న, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్ లను ఎన్నుకొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**-రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి రాజు**

**రాయపోల్ డిసెంబర్ 16ప్రజా జ్యోతి**



ఏడాది ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాయపోల్ మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి రాజు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అదే విధంగా గృహ జ్యోతి తోపాటు దేశంలోనే ఏ రాష్ట్రం లో చేయని విధంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు.

# పాఠశాలను తనిఖీలు చేసినా.. కాంగ్రెస్ నాయకులు



**కోహెడ డిసెంబర్.17 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు భోజనం, చదువుకు సంబంధించిన సమస్యలను తెలుసుకునేందుకు బస్వాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ సమక్షంలో మంగళవారం బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంగ్రెస్ నాయకులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించి నిల్వ ఉంచిన కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర వంట సామాగ్రి చెడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంటగది సిబ్బందికి తెలిపారు.గడువు ముగిసిన సరుకులు, బియ్యం నాణ్యతలో రాజీ పడవద్దని,ఎట్టి పరిస్థితుల్లోనూ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా వండి భోజనం వడ్డించాలని, సిబ్బందికి సూచించారు. విద్యార్థులంతా వండిన ఆహారాన్నే తినాలి... వంటలో తగాదాలు రాకుండా చూడాలని.. చిన్నపాటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ నేతలు సూచించారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-సాదుల పవన్ కుమార్



నంగునూర్ ప్రజాజ్యోతి:

తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు జరుగుతోందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నంగునూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ వేశారనీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైనవారిని ఎంపిక చేశారని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో 20 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేయాలని రేవంతన్న సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోందనీ, ఈ మేరకు ఏడాది 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందనీ, ఆ యాప్ ద్వారా అర్హులను గుర్తిస్తున్నామని వెల్లడించారు. పేదల్లోనూ అతి పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన డేటాను యాప్ ద్వారా సేకరించి, ఆ సమాచారంతోనే బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఉంటుందని అన్నారు. దరఖాస్తుదారులు మరణించి ఉంటే వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తుపాకుల లావణ్య, , దాసరి కిషన్, గ్రామపంచాయతీ కారోబార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు





-తీవ్రమైన అనారోగ్యంతో బ్యాగరి రమేష్ మృతి

-పది నెలల క్రితం రమేష్ అన్న శ్రీహరి మృతి

-మృతి చెందిన రమేష్ కు అతి చిన్న వయస్సు ఇద్దరు కూతుర్లు

- బ్యాగరి రమేష్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబం

రాయపోల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి

తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే వారి ఆలనపాలన చూసుకొని వారిని పెద్ద చేసి ఉన్నత చదువులు చదివించి పెళ్లిలు చేసి జీవితంలో స్థిరపడే విధంగా బాధ్యతవహిస్తారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఉంటే బాధ్యతలు మరింత ఎక్కువగా ఉంటాయి. అలాంటిది ఇద్దరు ఆడపిల్లలు, వారిని చదివించి పెద్ద చేసి పెళ్లి చేసి అత్తారింటికి పంపించాల్సిన కన్న తండ్రి తనువు చాలించడం తెలిసి తెలియని వయసులోనే ఇద్దరు ఆడపిల్లలు తండ్రిలేని అభాగ్యుల అవడం విషాదకరం.రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బ్యాగరి రమేష్ గత కొద్ది రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. రమేష్ కు భార్య కళ్యాణి, కూతుర్లు ప్రణతి (8),ఐశ్వర్య (4) ఉన్నారు. వీరిది కడుపేదరిక కుటుంబం.రెక్కాడితే డొక్కాడని దీనస్థితిలో రమేష్ హమాలీ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో ట్రాక్టర్ షోరూంలో ఆఫీస్ బాయ్ గా చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు. కాలయ వ్యాధితో బాధపడుతుండగా చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్థోమతలేక ప్రభుత్వ ఆసుపత్రులలో, డబ్బులు ఉన్నప్పుడే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నాడు. అది కాస్త తీవ్రంగా మారి ఆదివారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఇదిలా ఉండగా రమేష్ తండ్రి సత్తయ్య గత నాలుగేళ్ల క్రితం,సోదరుడు శ్రీహరి పది నెలల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబంలో పురుషులే లేకుండా పెద్ద దిక్కును కోల్పోయారు. రమేష్ మృతితో ఇద్దరు ఆడపిల్లలు తండ్రి లేనివారయ్యారు. అసలే నిరుపేద కుటుంబం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులు,మానవతావాదులు చందాలు వేసుకొని అంత్యక్రియలు నిర్వహించారు.రమేష్ బిజెపి పార్టీలో చురుకుగా పనిచేసేవాడు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రఘునందన్ రావు గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలలో రమేష్ ఒకరు.అంత్యక్రియల కోసం ప్రస్తుతం పని చేస్తున్న ట్రాక్టర్ షోరూమ్ ఉద్యోగులు 34,500 అందజేశారు. బిజెపి మండల అధ్యక్షులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, నీల స్వామి, రవీందర్ రెడ్డి, రాజు గౌడ్,సుఖేందర్ కుటుంబాన్ని పరామర్శించి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.మాల రాజలింగం తనవంతు సహకారంగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.హమలు యూనియన్ తోటి కార్మికుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రూ.5,500 ఆర్థిక సహాయం అందజేశారు.ఇలా స్నేహితులు, మానవతావాదులు, రాజకీయ నాయకులు రమేష్ కుటుంబానికి సహాయం చేశారు. అందరితో కలుపుగోలుపుగా ఉంటూ కలిసిమెలిసి మెదిలే రమేష్ అకాల మరణం అందరిని కంటతడి పెట్టించింది.రమేష్ కూతుర్లు డాడీ.. డాడీ.. అంటూ ఏడిస్తే అక్కడున్నవారందరూ బోరున విలపించారు. వారి భవిష్యత్తు ఏంటని కన్నీరు మున్నీరయ్యారు.మానవతావాదులు ఎవరైనా ఉంటే రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




చేర్యాల ప్రజాజ్యోతి :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ సందర్శించారు అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు విద్యార్థులకు బ్లాంకెట్స్ చలికాలంలో వేడి నీళ్లు అందించాలని కోరారు రోజుకి కొన్ని జిల్లాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని దానిపైన హాస్టల్ లోకి విద్యార్థి నాయకులను అనుమతి ఇవ్వడకపోవడం వల్ల విద్యార్థుల సమస్యల పైన మాట్లాడేవారు ఎవరు అని ప్రశ్నించారు హాస్టల్ లో కి అనుమతు చెయ్యాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనం పెడితే ఎందుకు హాస్టల్స్ లోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది అని ప్రశ్నించారు వెంటనే దీనిపై స్పందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నరేష్ సంజు అఖిల్ భరత్ దినేష్ రాజు

## గ్యాస్ లీకై రెండు ఇండ్లు దగ్ధం..



- సుమారు 3 లక్షల ఆస్తి నష్టం

- పద్మనాభునిపల్లిలో గ్యాస్ లీక్

- పాక్షికంగా రెండు ఇళ్లు దగ్ధం

దుబ్బాక, ప్రజా జ్యోతి

గ్యాస్ సిలిండర్ లీకేజై మంటలు వ్యాపించడంతో రెండు ఇళ్లలు పాక్షికంగా దగ్ధమయ్యాయి.ఈ ఘటన దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన మండల సుజాత రాములు కుటుంబీకులు వంట గదిలో ఉదయం టీ పెట్టిందుకు గ్యాస్ ఆన్ చేయగా లీకేజై ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంటిలోని వంటశాల,వంట సామాగ్రితో పాటు, పక్కనున్న యాదవరెడ్డి ఇంట్లోకి మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు గమనించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు.దుబ్బాక ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించడంతో వారు



హుటాహుటిన వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారని తెలిపారు. రెండిళ్లలో సుమారు 3 లక్షల వరకు విలువైన ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు.ఏది ఏమైనప్పటికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.తమది రెక్కాడితే డొక్కడే కుటుంబాలనీ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారని తమ కుటుంబాలను ప్రభుత్వ ఆదుకొని నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. మరోవైపు విషయం తెలుసుకున్న ఆర్ఐ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఛైర్మన్ గా వకలాభరణం నర్సయ్య పంతులు ఎన్నిక

చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఛైర్మెన్ గా దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వకలాభరణం నర్సయ్య పంతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళ వారం పట్టణంలోని వాసవి గార్డెన్ లో ముస్త్యాల బాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీ ఆర్ ఎస్ , సీపీఎం , టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సయ్య పంతులు ని ఛైర్మెన్ గా ఎన్నుకున్నారని వారు తెలిపారు చేర్యాల డివిజన్ కోసం పార్టీలకి అతీతంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు రెవెన్యూ డివిజన్ కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొట్లాడలసిన అవసరం ఉందని చేర్యాల అంటే రెండు లక్షల జనాభా కలిగిన ప్రాంతం అని ప్రభుత్వం గుర్తించడానికి అర్హత ప్రాంతం అని చేర్యాల రెవెన్యూ డివిజన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 8 సంవత్సరాలుగా చేర్యాల ప్రాంత ప్రజలు జేఏసీ గా ఏర్పడి అంచలంచలుగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని చేర్యాల ప్రాంత ప్రజల బలమైన కోరిక అని దీనిని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు గా ఉన్న రాజకీయ నేతలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో జనగామ కు వచ్చిన సందర్భం గా రెవెన్యూ డివిజన్ ఇస్తామని ప్రకటించారు అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గతం లో లెటర్ రాసిన విషయాన్ని గుర్తు చేశారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేర్యాల ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం లో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాజీ ఎంపీపీ లు మేడిశెట్టి శ్రీధర్ కర్ణాకర్ లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుంకరి మల్లేశం పుర్మా



వెంకట్ రెడ్డి కొమురవెల్లి మండల దేవస్థాన ఛైర్మన్ మ్యాక సంతోష్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో ఆలేటి యాదగిరి బండకింది అరుణ్ కుమార్ బద్దిపడిగా కృష్ణారెడ్డి దాసరి ప్రశాంత్ రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడురి రవీందర్ టీడీపీ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ రెడ్డి బీ ఆర్ ఎస్ మండల టౌన్ అధ్యక్షులు మంద యాదగిరి ముస్త్యాల నాగేశ్వర్ రావు జల్లి మల్లేశం మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది మల్లేశం , సీపీఎం మండల కార్యదర్శులు ఎండి షఫోద్దీన్,పోతిరెడ్డి రాజు బీ ఆర్ ఎస్ నాయకులు మంచాల కొండయ్య బొంగోని తిరుపతి కొలిపాక భాస్కర్ అవుశర్ల వెంకట్ మంద సుమన్ సీపీఎం నాయకులు మంచాల నారాయణ తాడురు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విసునూరు దేశముఖ్ పాలిటి ఫిరంగి గుండు జాటోతు దర్శ్యా నాయక్

చేర్యాల ప్రజాజ్యోతి :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సాక్షిగా మిగిలిన పోరాట వీరుడు దర్శ్యా నాయక్ విశ్వ రాక్షసుడు ఐన విసునూరి రామచంద్రారెడ్డి బాపు దొర పాలిటి ఓఫిరంగి గుండు అని సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డీ అన్నారు దేవరపుల మండలం ధర్మపురం గ్రామంలో మరణించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ దర్శ్యా నాయక్(107) చిత్ర పటానికి , మంగళవారం పార్టీ కార్యాలయంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, యాదవ రెడ్డీ మాట్లాడుతు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డిని ఊరికించిన గొప్ప యోధుడు దర్గా నాయక్, తాను నాయక్ లు కుడా ఎనలేని పోరాటం చేసి అమరులయ్యారని వారు తెలిపారు, ఆత్యాగాల కుటుంబంలో జన్మించిన గొప్ప వీరుడు దర్శ్యా నాయక్ అని కొనియాడారు.దర్శ్యా నాయక్ పెద్ద వదిన పూలమ్మ తో పాటు సోదరులందరూ యుద్ధ వీరులై కదం తొక్కి విస్నూర్ రామచంద్ర రెడ్డి అకృత్యాలను ఎదిరించి నైజాము రజాకారు గుండా లను, పటేల్ సైన్యాలను గడగడలాడించి ఘనత ఈకుటుంబానికే దక్కిందని అయన అన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటానికి కూడా దర్శ్యా నాయక్ అండగా ఉన్నాడని గుర్తు చేశారు. అలాగే భీమిరెడ్డి నరసింహారెడ్డి, నల్ల నరసింహులు, కాచం కృష్ణమూర్తి, ఏసిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, గబ్బెట గోపాల్ రెడ్డి,గార్లతో గెరిల్లా దళాలలో పనిచేసిన గొప్ప యోధుడు దర్శ్యా నాయక్ అని ఆయన సేవలను కొనియాడారు, విసునూరు దేశముకు కుమారుడు



ఐనా జగన్మోహన్ రెడ్డిని హైదరాబాదు పారిపోతుంటే జనగామ రైల్వే స్టేషన్ లో దొరకబట్టి నరికి చంపిన గొప్ప వీరుడు దర్శ్యా నాయక్ అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గుర్తుగా నేటికి మిగిలి ఉన్న సజివ సాక్షం దర్శ్యానాయకులు మిగిలారన్నారు.నాయకులు పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, అయన అశయాల సాధన కోసం ప్రజలు అలుపెరుగని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బిరన్న, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డీ, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడగ క్రిష్ణరెడ్డి,అలేటి యాదగిరి, దాసరి ప్రశాంత్, పార్టీ చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి మహమ్మద్ షపి మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, పట్టణ కమిటి సభ్యులు పోలోజు శ్రీహరీ ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, యాడారం బ్రమ్మయ్య పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**-యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు**

చేర్యాల ప్రజాజ్యోతి :

ఆకునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మురవి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకులరాజు అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా వార్డు స్పెషల్ అధికారి కోయాడ సందీప్ కుమార్ తో కలసి అర్హుల వివరాలను నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వుడుతా బాలరాజు రణం శ్రీకాంత్ జంబల వెంకటరెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కరెడ్ల మాధవరెడ్డి తోళ్ళ రాజేశ్వరి మహమ్మద్ అహ్మద్ సుజాత కోయినేని నరసయ్య నాయకులు పొరండ్ల వెంకటేష్ చిగుళ్ల బాలరాజు సుంకరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇది ప్రజా పాలనా లేక రాక్షస పాలనా?

**-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీ హరి**



కోహెడ డిసెంబర్.17(ప్రజా జ్యోతి)

కోహెడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీ హరి మాట్లాడుతూ, లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతులను నిర్బంధించి, చేతులకు బేడీలు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు."ఇది ప్రజా పాలనా లేక రాక్షస పాలనా?" అని ప్రశ్నించిన,కర్ర శ్రీ హరి ఎన్నికల హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తానన్న ప్రభుత్వ ప్రతిపత్తి ఇప్పుడు వాస్తవానికి దూరమైందన్నారు. రెండు లక్షల రుణమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు రూ.4000 పింఛన్, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం వంటి హామీలను పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఆవుల మహేందర్, తిప్పారపు శ్రీకాంత్ ,తిప్పారపు నాగరాజు, యూత్ అధ్యక్షులు జాలిగం శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ వజ్జపల్లి శ్రీనివాస్,మంద రాజయ్య,గవ్వ కిషన్ రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి,అబ్దుల్ రహీం,వేల్పుల నారాయణ,మాజీ ఎంపీటీసీ సభ్యులు బాబయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు పొలావేణి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట లో రజక రిజర్వేషన్ సమితి పోస్టర్ ఆవిష్కరణ




సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఈనెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహసభ కోసం రూపొందించిన పోస్టర్ ను జిల్లా రజక నాయకులతో కలిసి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆవిష్కరించడం జరిగిందని విజయ్ గణేష్ తెలిపారు.రాష్ట్ర భావన నిర్మాణా రంగాల కార్మిక శాఖ అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ను 3వ మహాసభకు రావాలని ఆహ్వానించారు.అనంతరం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ మాట్లాడుతూ ఈనెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహాసభ ను జిల్లా రజక విద్యావేత్తలు, మేదావులు, నాయకులు, మహిళలు, తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజకులకు చట్టసభల్లో ప్రత్యేక స్థానం ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వ కార్యాలయాల్లో రజకులకు ఉద్యోగాలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మహాసభలో కూరనున్నామని విజయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిక్షపతి, పోతరాజు రమేష్ స్వామి, వేణు, సురేష్, లు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం కార్యక్రమంకు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు అరెస్టు




పరిగి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):
లగచర్ల గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ బేడీలు వేసిన లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అరెస్టులతో మా పోరాటం ఆగదని ఈ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేస్తున్నందుకే బిఆర్ఎస్ నాయకుల అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు. అరెస్టు అయిన వారిలో సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, జాక్ రవికుమార్, రుక్కుంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, యాబాజిగూడ మాజీ సర్పంచ్ ప్రవీణ్ , జాగృతి అధ్యక్షులు ఆసిఫ్, బలాల, ఆనెం నరేష్, పాండు ఉన్నారు.

# కేపీ లక్ష్మీ దేవిపల్లి ప్రాజెక్టు పనులను త్వరగా ప్రారంభించాలి..!

**- మంత్రులకు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

పరిగి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి వినతిపత్రం అందజేశారు.



ఉద్దండాపూర్ ప్రాజెక్ట్ వరకు నీటిని అందించేందుకు కాల్వల పనులు పూర్తయ్యాయన్నారు. పరిగి, షాద్ నగర్ ప్రాంతాల్లో దాదాపుగా 80వేల ఎకరాల సాగు నీటి కోసం ఏర్పాటు చేస్తున్న కేపీ లక్ష్మీ దేవిపల్లి ప్రాజెక్టు పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళనలు నిర్వహించామని గుర్తుచేశారు.

# ప్రత్యేక మండలంగా తట్టేపల్లి ని ఏర్పాటు చేయాలి

**-అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-
తట్టేపల్లి గ్రామాన్ని ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేయాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ప్రజల ఆకాంక్షల నెరవేర్చాలంటూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. అత్యధికంగా వెనుకబడిన ప్రాంతంతోపాటు గిరిజన ఆవాసాలు ఎక్కువగా



ఉన్నటువంటి తట్టేపల్లి గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేస్తే అక్కడ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అసెంబ్లీలో సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అభివృద్ధిలో వెనుకబడడంతో పాటు మండల కేంద్రానికి రావడం కోసం సుమారు 30 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి ఉంటుందని చెప్పారు. తట్టేపల్లి గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయాలంటూ ఎంతో మంది నాయకులు ప్రజలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారని పేర్కొన్నారు. తట్టేపల్లి గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయడంతో అక్కడి చుట్టుపక్కల తాండలతో పాటు పలు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :
మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కామునిపల్లి పద్మమ్మ మంగళవారం నాడు అకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దోమ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి కామునిపల్లి పద్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ నాయకులు జన్మంఢ్ల మల్లారెడ్డి, కురువ దాసగుంట శ్రీను,కురువ నక్క కిష్టప్ప, కురువ అంబయ్య,తలారి కృష్ణయ్య, దాసరిగుట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ఉండాలి





**-పలు పాఠశాలలను అకస్మిక తనిఖీ**
**-విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీసిన**
**-తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

తాండూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో ఏమాత్రం నాణ్యత లోపించిన చర్యలు తప్పవని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం రోజు తాండూరు మండలంలోని సిరిగిరిపేట, కోటబస్వపల్లి, కొత్లాపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా వంటగదిలోకి వెళ్లిన సబ్ కలెక్టర్ మధ్యాహ్నం భోజనానికి ఉపయోగించే సామాగ్రితో పాటు బియ్యం వంటి వాటిని పరిశీలించి నాణ్యత ఉందా లేదా అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం ఉండాల్సిందేనని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనంతోపాటు వంటగదిలో శుభ్రతను పాటించాలన్నారు. సబ్ కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు స్థానిక ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ

బషీరాబాద్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి
శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ అంగరంగ వైభవంగ సాయిల్ గౌడ్ గురు స్వామి, మహారాష్ట్ర అంబన్న స్వామి ఆధ్వర్యంలో భజన బృందం సమక్షంలో అంగరంగ వైభవంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామం (గని) నందు అయ్యప్ప స్వామి స్వామియే శరణం మారుమోగిపోయింది పల్లకి పూజ, అయ్యప్ప స్వామికి ఇష్టమైన అభిషేకాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, వచ్చిన భక్తులకు అయ్యప్ప స్వామి ప్రసాదం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుల్జరామ్ స్వామి, గౌతమ్ స్వామి, బసరాజ్ స్వామి వెంకటేష్ స్వామి, బస్సు,వివిధ గ్రామాలనుండి వచ్చిన అయ్యప్ప స్వాములు భక్తులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలోని ప్రతి హాస్టల్లో త్రాగునీరు టాయిలెట్స్ మైనర్ రిపేర్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

జిల్లా లో ప్రతి హాస్టల్ లో పిల్లలకు త్రాగు నీరు, టాయిలెట్స్, లైట్స్, ఫ్యాన్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎస్సి, ఎస్ టి, బీసీ, మైనార్టీ అధికారులతో పాటు హాస్టల్స్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉండే ఎస్సి, ఎస్ టి, బిసి, బాలుర, బాలికలు హాస్టల్స్ లో ఉండే మేజర్, మైనర్ రిపేర్ పనులపై దృష్టి పెట్టాలని, పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి హాస్టల్ లో పిల్లలకు అవసరమయ్యే త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ రిపేర్ పనులు, లైట్స్. ఫ్యాన్లు తప్పనిసరిగా పెట్టించాలన్నారు. ప్రతి హాస్టల్ వారీగా మీరు ఇచ్చిన అంచనా ప్రకారం నిధులు మంజూరు చేసాము పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలనీ ఆదేశించారు. మేజర్, మైనర్ రిపేర్ పనులకు ముందు తర్వాత ఫోటోలు తప్పనిసరిగా పంపించాలన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మెనూ ప్రకారం వండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విదంగా పర్యవేక్షణ చేయాలనీ



సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా హాస్టల్స్ లో ఉండే సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఎస్సి ,ఎస్టి, బిసి, గిరిజన మైనార్టీ సంక్షేమ అధికారులు సంబంధిత వార్డెన్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారము కలెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్సు హాలు నుండి కమిషనర్ లు, ఏం పి డి ఓ లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తవు ఇవ్వకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలనీ, ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో



నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వికారాబాద్ లో రూ.7 లక్షల విలువ చేసే 28 కేజి ల గంజాయి పట్టివేత

**– నిందితులు ముంబై వాసులుగా గుర్తింపు**

**– వివరాలు వెల్లడించిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**



రూ.7 లక్షల విలువ చేసే 28 కేజీల గంజాయిని వికారాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం వికారాబాద్ లో జరిగింది. వికారాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైజాగ్ నుండి ముంబై బయలుదేరిన ముంబై ఎక్స్ప్రెస్ రైల్ లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్నారని పక్క సమాచారంతో ముంబై ఎక్స్ప్రెస్ ట్రైన్ ను ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. వికారాబాద్ జిల్లా మధ్య నిషేధ అబ్కారి అధికారి ఆదేశాల మేరకు వికారాబాద్ రైల్వే స్టేషన్ లో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో లోకమాన్య తిలక్ టెర్మినల్ రైల్లో ( వైజాగ్ నుండి ముంబై) తనిఖీ చేయగా రెండు సంచులలో 28 కిలోల ఎండు గంజాయి గుర్తించడం జరిగిందన్నారు. జితేంద్ర మంజునాథ్ నాయక్, ప్రతిభ అన్నపా మొగ్వేరా ఇద్దరు వ్యక్తులను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరిద్దరిని ముంబై వాసులుగా గుర్తించడం జరిగిందన్నారు. ముంబై ప్రాంతంలోని ఏఓబి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. 28 కిలోల ఎండు గంజాయి ప్రభుత్వ అంచనాల మేరకు ఒక్కో కిలో చొప్పున 25 వేల రూపాయలు ఉంటుందన్నారు. 28 కిలోల గంజాయి విలువ ప్రభుత్వ అంచనాల ప్రకారం ఏడు లక్షల రూపాయల విలువ కలిగిందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి వారి సిబ్బంది, విష్ణువర్ధన్ రెడ్డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగేష్

**–బోకే అందజేసి శుభాకాంక్షలు చెప్పిన ఎస్సై విఠల్ రెడ్డి**

**తాండూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-**



వికారాబాద్ జిల్లా తాండూరు రూరల్ సిఐగా నాగేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు సీఐగా బాధ్యతను నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి పరిగి సిఐగా బదిలీపై వెళ్లడంతో ఇస్తాను ఖాళీగా ఏర్పడింది. దీంతో సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన నాగేష్ ను తాండూర్ రూరల్ సిఐగా ప్రభుత్వం బదిలీ చేసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ నాగేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలతో పాటు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏ కార్యక్రమాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే శాంతిభద్రతలకు ఉత్సాహకరించిన ప్రతి ఒక్కరికి కూడ పోలీసుల సహకారం ఉంటుందన్నారు.

## సైబర్ క్రైమ్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి

**– పరిగి డిఎస్పి శ్రీనివాస్**



**దోమ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

పరిగి డి ఎస్ పి శ్రీనివాస్ మంగళవారం నాడు దోమ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు.సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు.ఇట్టి దినిలో పరిగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక

**-పంచాయతీ కార్యదర్శి లాలప్ప**



**తాండూర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల సహాయం ప్రభుత్వం అందించనుందని పంచాయతీ కార్యదర్శి లాలప్ప వెల్లడించారు. మంగళవారం రోజు మండలంలోని కోటబాస్పల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుండి ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామాలలోని అన్ని వార్డులలో సర్వే చేస్తామని చెప్పారు. ఇందుకోసం గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఇట్టి సమావేశంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులతో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రంపల్లి రాందాస్ ఉన్నారు.

# మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు

**– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే హనుమంతరావు**

**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**



మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని సంక్షేమ శాఖ అధికారి కే హనుమంతరావు తెలిపారు. డిసెంబర్ 16వ తేదీ నుండి డిసెంబర్ 31 2024 వరకు మైనారిటీ మహిళలు అనగా ముస్లిం, సిక్కులు, భుద్దిస్ట్, జైన్స్, మరియు పారిస్ చెందిన వారు ఆన్లైన్ tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వార అప్లికేషను చేసుకొని, అప్లికేషను హార్డ్ కాపీ జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయము వికారాబాద్ నందు ఇవ్వగలరని జిల్లా మైనారిటీ అధికారి కే .హన్మంత్ రావు తెలియచేశారు.మరిన్ని వివరాలకు సప్రదించవలసిన మొబైల్ నం :7993357103 ను సంప్రదించాలని సూచించారు.

# గ్రామ ప్రజల రక్తాన్ని పీల్చుక తింటున్న ఇది ఎక్కడి దురద రా బాబు



**మోమిన్ పేట్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )**

వికారాబాద్ జిల్లా మండల మోమిన్ పెట్ మండల్ బూరుగుపల్లి గ్రామంలో గ్రామ ప్రజలందరికీ దురద రావడంతో ప్రజలంతా ఒకరితో ఒకరు చెప్పలేకపోతున్నారు నీటిలో మార్పు వచ్చిందా మరి ఏదన్నా జరిగిందా తెలియదు గాని ఆ ఊరిలో మాత్రం ఊరు ఊరంతా దురద సమస్యతో అల్లడిల్లి పోతున్నారు పగలు రాత్రి అనేది తేడానే లేదు చిన్న పెద్ద పెద్ద వయసుగల వారు తేడా లేదు ఎటు చూసినా ఎవరిని పలకరిస్తామన్నా అందరికీ ఒకే బాధ గోర్లతో శరీరాన్ని గోకులంతో దద్దుర్లు రక్తాలు రావడం జరుగుతుంది అని బాధ పడుతున్న ప్రజలుబాధ మాత్రం తగ్గడం లేదు మూమిపేట్ మండలం బూరుపల్లి గ్రామంలో 1.3%వా% వందల జనాభా ఉంటుంది ఈ గ్రామంలో ఈ దురద 15 రోజుల నుండి చిన్న పెద్ద ప్రతి ఒక్కరికి ఈ దురద సమస్యతో ఎంతగానో బాధపడుతూ వస్తున్నారు గోర్లతో శర్మాన్ని గీతే దద్దులు రక్తం రావడం జరుగుతుంది మా గ్రామానికి హెల్త్ క్యాంప్ పెట్టడం జరిగింది వారికి కూడా ఇదే సమస్య ఏర్పడుతుంది ఈ సమస్య ఎక్కడి నుంచి వస్తుంది అనే దాని పైన అధికారులు పరిశోధించి సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు అధికారులను కోరడం జరిగింది మేము మా కుటుంబ పిల్లల పాపలతో భోజనం చేయలేకపోతున్నామని బాధపడుతున్నాము గ్రామంలో ఒకరితో ఒకరు మాట్లాడలేకపోతున్నాంఅవసరమైతే స్పెషలిస్ట్ డాక్టర్ తో సమస్యను పరిష్కారం చేయాలని దురద బాధితులు చెప్పడం జరిగింది





# స్కాలర్ షిప్ ఫీజు బకాయిలను దశలవారీగా చెల్లిస్తాం

**– హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):**



విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు బకాయిలను 20 వ తేదీ నుండి దశలవారీగా చెల్లిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ఆయన చాంబర్ లో సోమవారం రాత్రి రాష్ట్రంలోని జూనియర్,డిగ్రీ, బీఈడీ కళాశాలల యాజమాన్య సంఘా ల ప్రతినిధుల తో స్కాలర్ షిప్, ఫీజు బకాయిల విషయమై చర్చించేందుకు ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమా న్య సంఘం(టిపి జే ఎం ఏ) తరపున రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పార్థసారధి,మల్లేశం, మధుసూదనరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, జహీర్ లతో కూడిన 8 మంది సభ్యుల బృందం పాల్గొని గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్ షిప్,ఫీజు బకాయిలు రాక కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందుల లో ఉన్నామని, సిబ్బందికి జీతాలు చెల్లించలేక, భవనాలకు అద్దె లు కట్టలేక, చేసిన అప్పులకు వడ్డీ లు కట్టలేక తీవ్ర మనో వేదన కు గురవుతు న్నామని తెలిపారు. ఆర్థిక సమస్యలు తట్టుకోలేక కొందరు యాజమాన్య సభ్యులు కళాశాలలు మూసివేశారని, మరికొందరు ఆత్మ హత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు. ఈ విషయాలను విని సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మూడు సంవత్సరాలుగా ఉన్న బకాయిల ను ఒకే సారి చెల్లించే ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం లేదని,దశల వారిగా చెల్లించి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను,కళాశాలల యాజమాన్యాలను ఆదుకుంటా మని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మీరు మాకు సహకరించాలని, మీకు మేము సహకరిస్థామని అన్నారు. ఈ నెల 20 వ తేదీ నుండి మొదలు పెట్టి, వీలైనన్ని బకాయిలను ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తామని తెలిపారు. మిగితా బకాయిలను వచ్చే సంవత్సరం చెల్లిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జూనియర్,డిగ్రీ బిఇడి కళాశాలల యాజమాన్య ప్రతినిధులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి, ఉన్నత విద్యా మండలి చైర్మన్,రాష్ట్ర విద్యా శాఖా ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిపిజెఎంఏ తరపున అధ్యక్షులు గౌరి సతీష్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి ని శాలువ తో సన్మానించడం జరిగింది.

# ద్విచక్ర వాహనంను ఢీకొట్టిన ప్రైవేట్ ఆర్టిసి బస్సు

**–ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**

**పరిగి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామానికి చెందని వ్యక్తి నర్సయ్య గూడ గేట్ దగ్గర ప్రవేట్ ఆర్టీసి బస్సు ఢీకొని మృతి చెందగా ఒకడు తీవ్రంగా గాయపడ్డాడు. పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఖుదావంద్ పూర్ గ్రామానికి చెందిన ఈడిగి ఆంజనేయులు (41) తన ద్విచక్ర వాహనం తన స్నేహితుడు సున్నాల ఆంజనేయులు తో కలిసి మంగళవారం పరిగి కి బయలుదేరాడు. పని ముగించుకొని తిరిగి తన గ్రామం ఖుదావంద్ పూర్ కి బయలుదేరే క్రమంలో నర్సయ్య గూడ గేట్ దగ్గర పరిగి నుండి షాద్నగర్ వెళ్తున్న ప్రైవేట్ ఆర్టిసి బస్సు అతివేగంగా నడుపుతూ ఇతర వాహనానికి ఓవర్ టేక్ చేస్తుండగా ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనానికి వెనుక వైపు నుండి ఢీకొట్టి బస్సు ముందు చక్రాలు వాహనం నడుతున్న ఈడిగి ఆంజనేయులు కాలుపై నుండి వెళ్ళడంతో కాలు నుజ్జునుజ్జు కాగ తలకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వెనుక కూర్చున్న సున్నాల ఆంజనేయులుకు మోకాళ్లుకు, చేతులు, పలు చోట్ల గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఈడిగి ఆంజనేయులు చికిత్స పొందుతూ మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ప్రైవేట్ ఆర్టిసి బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు నడపి ఢీకొట్టడం వలన తన భర్త మృతి చెందాడని మృతుడి భార్య ఈడిగి ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బస్సు ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పరిగి ఎస్ఐ తెలిపారు.

# బ్రహ్మోత్సవంలోఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం,అభినందనీయం



**గద్వాల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఐదు రోజుల నుండి మల్దకల్ జాతర బ్రహ్మోత్సవాలలో భక్తులకు వివిధ రకాల సేవలు చేస్తూ,ప్రజల చేత మెప్పు పొందుతున్నారు.ఈ సందర్భంగా వారు జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా, దర్శనానికి క్యూ లైన్ లో పంపించడం,తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల దగ్గరకు చేర్చడం,వృద్ధులకు ప్రత్యేక దర్శనం చేయించడం అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు,నీటి పంపిణీ కార్యక్రమాల్లో వివిధ రకాల సేవలు చేస్తూ ఆలయ సిబ్బందికి, పోలీసు వారికి సహకరిస్తూ ప్రజలచే అభినందించబడుతున్నారు.ఈ సందర్భంగా వారిని ఆలయ చైర్మన్



పట్వారి ప్రహలాద రావు, కార్యనిర్వాహన అధికారి సత్యాచంద్రారెడ్డి,స్థానిక రాజకీయ ప్రముఖులు వారి సేవలను కొనియాడుతూ అమోఘం, అభినందనీయమని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులను వెన్నంటే ఉండి ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, నరసింహులు సేవలను కూడా అభినందించడం జరిగింది.

# విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటా





**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 17ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగలకు అండగా ఉంటానని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అపార అనుభవాన్ని గడించి చక్కటి ఆరోగ్యంతో జీవనం గడపడం అభినందనీయమని నాగర్ కర్నూల్ జిల్లా శాఖ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులను సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని,నిరంతరం విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై పని చేస్తున్న జిల్లా శాఖ పనితనానికి అభినందిస్తున్నానని విశ్రాంత ఉద్యోగులు సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అపార అనుభవం ఉన్నటువంటి వారి సేవలను అవసరమైన దగ్గర ఉపయోగించుకుంటామని విశ్రాంత ఉద్యోగుల సంఘానికి అవసరమైన భవన నిర్మాణానికి సహాయం చేస్తానని ఎల్లవేళలా అండగా ఉంటానని మీ ప్రేమాభిమానాలు తనకు అందజేయాలని అన్నారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెన్షన్లు అందరూ సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవితం గడపడం వెనక ధరం స్వరూప్ చేసిన కృషి అభినందనీయమనిరిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి వై.వి చంద్రచూడ్ ఆధ్వర్యంలో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు పెన్షన్ ఉద్యోగులకు పక్కాగా పరిగణించినందున డిసెంబర్ 17న పెన్షనర్ల దినాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న15 విశ్రాంత ఉద్యోగులను సన్మానం నిర్వహించడం జరిగిందని,అందులో 5 మంది విశ్రాంత ? ఉద్యోగులు తమ సతీమణులతో సహా పాల్గొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వార్డెన్ చెన్నయ్య, వెంకటశెట్టి అబ్దుల్లా ఖాన్,రఫీయుద్దీన్ లు పాల్గొన్నారు.

# కోర్టు స్థలమును రద్దు చేయండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్

**-పి.జె.పి క్యాంపులోనే జిల్లా కోర్ట్ ను నిర్మాణం చేపట్టాలి**

**-ప్రజలకు ఈబంధువులు కలుగకుండా చూడాలి నాయకులు**

గద్వాల్( ప్రజా జ్యోతి) డిసెంబర్ 17:

గద్వాల్ జిల్లా గద్వాల్ మండలం లో జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.ఆ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్,నాగర్ దొడ్డి వెంకట్రాములు,బాసు హనుమంతు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల. మోనేష్,అంగడి బస్వరాజ్ మరి కొందరు నేతలతో కలసి బార్ అసోసియేషన్ అధ్యక్ష. ఉపాధ్యక్షులు ఆర్ రఘురాంరెడ్డి,ఖాజ మైనుద్దీన్ లకు వినతిపత్రాన్ని అందజేసిన అనంతరం వారు మాట్లాడుతు,,బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలోనే స్థల సేకరణ,నిధుల కేటాయింపు జరిగిందన్నారు. మంగళవారం రోజున మెజారిటీ న్యాయవాదులు ఆస్థలం వద్దని తీర్మానం చేసి విధులు బహిష్కరణ చేప్పట్టిన నేపథ్యంలో పార్టీలో ఈ విషయమై చర్చించడం జరిగిందన్నారు.తాము కూడా ప్రజలకు కావాల్సినటువంటి అన్నివిధాల కోణంలో ఆలోచించి న్యాయవాదులు చేస్తున్న ఆందోళన న్యాయ బద్ధమైనదిగా భావిస్తున్నామన్నారు. పూడురు వద్ద కేటాయించిన స్థలం రక్షణ రవాణా,భద్రత పరంగా అనుకూలం కాదన్నారు. జములమ్మ ఉత్సవాలతో ఏర్పడే ట్రాఫిక్ సమస్యతో అందరూ ఇబ్బందులకు లోనవుతారన్నారు.న్యావాదులు కోరుతున్నట్టు పి.జె.పి కాలనీలోనే కోర్టు సముదాయ నిర్మాణానికి స్థలంకేటాయించాలన్నారుప్రధానమైన మూడు వ్యవస్థలు ఒకే చోట ఉండడం వల్ల అధికారులకు కూడా అనుకూలంగా ఉంటది అన్నారు.రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే తక్షణమే సమస్యను పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సుధాకర్,శ్రీకాంత్,సంఘం సురేష్,రాజశేఖర్ రెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మన్సూర్,విజయ్ కుమార్,ఇక్బాల్ పాషా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# యాప చెట్టుకి ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కృష్ణ మండలం ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్: 17

మనస్థాపనకు గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నారాయణపేట జిల్లా క్రిష్ణా మండల పరిధిలోని చెగుంట గ్రామ శివారులో సంఘటన జరిగింది. కృష్ణా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెగుంట గ్రామానికి చెందిన బసవరాజు (48) అనే వ్యక్తి దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్నావాడని రోజు తాగి ఇంట్లో గొడవ పడేవాడని, అప్పుడప్పుడు ఇంట్లో చెప్పా పెట్టకుండాగా అక్కడక్కడకి వెళ్లే మరల తిరిగి వచ్చేవాడని, సోమవారం రాత్రి తన పొలానికి వెళ్లి అక్కడున్న వేప చెట్టుకు ఉరి వేసుకునదని ఉదయాన్నే తమ కుటుంబస్తులు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందడంతో, వెంటనే మృతుని కొడుకు గణేష్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం కొరకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై షేక్ మహ్మద్ నవీద్ తెలిపారు.



# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17:

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామం.పెద్దదిన్నెగ్రామం. శివనాంపల్లి గ్రామాలలో పాఠశాలలను తనిఖీ చేసిన ఇటిక్యాల ఎం.ఈ.ఓ.వెంకటేశ్వర్లు. ఎఫ్.ఎల్.ఎన్ అనగా మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన భాగంగా ఆయా గ్రామాల పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ అనంతరం ఎంఈఓ.మాట్లాడుతూ. ఆయా గ్రామాలలో పాఠశాలలను తనకి చేయవలసిన ముఖ్య ఉద్దేశం పాఠశాలలో సరైనటువంటి మౌలిక విద్యాభ్యాసం విద్యార్థులకు అందుతుందా లేదా అనే దానపై తనిఖీ చేయడం జరిగింది మరియు ఆ యా పాఠశాలలో ఉన్నటువంటి పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది అని తెలిపారు.ఇటి కార్యక్రమాల్లోప్రధానోపాధ్యాయులు.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొలంలో ఉండే కేజీవీల్ ట్రాక్టర్ రోడ్డుమీద ?



కృష్ణ మండలం ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్ 17:

కృష్ణ మండలం పరిధిలోని టైరోడ్ నుండి మురహారి దొడ్డి కి వెళ్లే రహదారిలో కేజివిల్ ట్రాక్టర్ లు టిప్పర్లు వద్ద లారీలు తిప్పడం వలనే రోడ్లు గుంతలు,గుంతలుగ, పడుతున్నాయి. ఇటీ రోడ్డుపై వెళ్లే వాహనలకు, పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కసారి వర్షం కురువంగానే, టూ విల్లర్ వాహనాలకు, వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.వాహనదారులు ముడుమాల్, మురహరిదొడ్డికి వెళ్లే రోడ్డు పనికి రాక పోతున్నాయి అనే సమాచారం అందించారు. పక్కనే ఉన్నటువంటి పొలంలో తిప్పాల్సిన కేజీవిల్ ట్రాక్టర్ ను వెళ్లే రహదారి రోడ్డు మీద కేజీవిల్ ట్రాక్టర్ ను తిప్పుతున్నారు, కదా తిప్పంగానే. ఉన్నా కాస్త రోడ్డు కూడా గుంతలు, గుంతలుగా పడుతుంది అని అన్నారు. అక్కడ ఉన్నటువంటి వాహనదారులు సమాచారం అందించారు, వాహన దారులు ఉన్న కాస్త రోడ్డు కూడా జాగ్రత్తగా కాపాడుకోవాలి అన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి అమూల్యఎంపిక

గద్వాల్ (ప్రజా జ్యోతి)డిసెంబర్ 17:



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి ఎంపిక జరిగింది. ఇందులో భాగంగా మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన బోల్లెద్దుల అమూల్య కోకో ఆటలో మొదటి స్థాయి గెలుపొంది రాష్ట్రస్థాయికి సీఎంకు కప్పు కొరకు ఎంపిక కావడం జరిగింది. బోల్లెద్దుల అమూల్య కొత్తకోట గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. సీఎం కప్ రాష్ట్ర స్థాయికి అమూల్య ఎంపిక కావడం పట్ల మండల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఏఓ సురేష్ పీ.ఈ.టి మొమెంటో. ధ్రువపత్రం అందజేశారు. తల్లిదండ్రులు ఈదన్నా. ఎలిశమ్మ. అక్క బోల్లెద్దుల అంకిత సంతోషిస్తూ అభినందించడం జరిగింది.

## జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

-కోర్టు నిర్మాణానికి సంబంధించి రెండు వర్గాల న్యాయవాదుల నుండి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్

-గద్వాల్ నుండి కర్నూలు వెళ్లే రహదారి సమీపంలో ఉన్న స్థలం



గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 17:

జోగులాంబ జిల్లా గద్వాల్ మండలంలోని పూడూర్ శివారులోని సర్వే నంబర్ 368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పరిశీలించారు. కలెక్టర్ ప్రాజెక్ట్ యొక్క లోకేషన్ మ్యాప్‌ను పరిశీలించి. అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. కోర్టు నిర్మాణానికిసంబంధించిన రెండు వర్గాల న్యాయవాదుల నుండి సమస్యలు తెలుసుకున్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం గద్వాల నుండి కర్నూల్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నటువంటి స్థలంను గుర్తించారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని కూడా పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మంచి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను పరిశీలించి ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా ఉంచుకుని కోర్టు నిర్మాణ పనులను త్వరగాప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్. ఇరు వర్గాల బార్ అసోసియేషన్ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా









-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 17ప్రజా జ్యోతి

అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధానంలో గత సంవత్సరమిచ్చిన హామీలతో పాటు ప్రస్తుతం ఇస్తున్న అన్ని హామీలను అమలు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం అయ్యప్ప స్వామి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి వస్తానని అనుకున్న రోజులలో ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు గురు స్వాముల ఆశీర్వచనంతో ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నా స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నందుకు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, ఆలయ అభివృద్ధికి అన్ని వసతులు కల్పిస్తానని, కొన్ని హామీలను నెరవేర్చడం జరిగిందని రహదారి నిర్మాణం మాత్రం పెండింగ్లో ఉందని దానిని కూడా త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో గురుస్వామితో పాటు వందలాది మంది అయ్యప్పలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రమణీయంగా పడమటి అంజన్న చక్రతీర్థం స్నానం





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో వెలసి శ్రీ పడమటి ఆంజనేయ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి చక్ర తీర్థ స్నానం నిర్వహించారు. మార్గశిర బహుళ విదియ సందర్భంగా స్వామివారికి ఆలయ ధర్మకర్త పి.ప్రాణేషాచార్య ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య చక్రతీర్థం స్థానం నిర్వహించారు. భక్తి గేయాలు భజనల మధ్య ఆద్యంతం చక్ర తీర్థ స్నానం వేడుక రమణీయంగా సాగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులను ఉద్దేశించి ఆలయ ధర్మకర్త ప్రాణేషాచార్య మాట్లాడుతూ శనిదోష ,అపమృత్యు దోష పరిహారకుడు జాంబవంతుల వారిచే ప్రతిష్టింపబడిన శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని అన్నారు. స్వామివారికి బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు చక్ర తీర్థం స్థానం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారిని మండలం రోజులపాటు సేవించిన ఎడల పుత్రర్థులకు పుత్రులను యశార్థులకు కీర్తిని విద్యార్థులకు విద్యను ప్రసాదిస్తారని అన్నారు. స్వామి వారిని సేవించిన భక్తులకు ఎల్లవేళలా స్వామివారి అభయం లభిస్తుందన్నారు. భక్తితో కొలిచే వారి పాలిట కొంగుబంగారమై స్వామి వారు భక్తులకు ఎళ్లవేలలో అండగా ఉంటారని అన్నారు. స్వామివారిని నిత్యం దర్శించుకుంటే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్యామ్ సుందర్ చారి,అర్చకులు అరవింద చారి ఇతర సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారికి అశ్వ వాహన సేవ నిర్వహించారు.

# ఉత్తమ ఫలితాలు సాధిస్తే ల్యాప్ టాప్ లు బహుకరిస్తా





-బిబిబి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్

జడ్చర్ల డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

కస్తూరిబా బాలికా విద్యాలయం లో ఆవాసం ఉంటూ శ్రద్ధగా చదువుకొని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థినులకు ల్యాప్ టాప్ లు బహుకరిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని నవాబుపేట మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన విద్యాలయంలో ఆవాసం ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు బ్లాంకెట్లను అందజేశారు. అలాగే విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో భోజన బోధన సదుపాయాలు ఎలా అందుతున్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవసరమైన మెలకువలను, పాటించాల్సిన పద్ధతులను గురించి ఆయన విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ వెంట ఎంఈఓ నాగ్య నాయక్, కస్తూరిబా బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మాధవి తదితరులు ఉన్నారు.

# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ





నాగర్ కర్నూల్, డిసెంబర్ 17 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికలు ఉన్నత పాఠశాలతో పాటు మండల పరిధిలోని మంగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు క్లాస్మెంట్ క్లబ్జిల్లా బాధ్యుడు గాడి సురేందర్,మహిళా కార్యదర్శి సూర్య కళ,కే.పీ. ప్రసాద్,మాంకాల శశాంక్ల ఆధ్వర్యంలో విద్యార్థులకుపరీక్ష ప్యాడ్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి, మాలతి, మల్లికార్జున్,పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు





-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (టౌన్), డిసెంబర్ 17 ప్రజాజ్యోతి

పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రతి కొనుగోళ్లపై మార్కెట్ చైర్మన్ రమణా రావ్,సిసిఐ ఇంచార్జ్ దూబె లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ళలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తనకు తెలిసిందని పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు పెట్టకుండా ఎంత తొందర అయితే అంత తొందరగా కొనుగోలు పూర్తి చేసి అన్లోడ్ చేసి పంపాలని వారిని సూచించారు.

# ఖుద్దూస్ ను సన్మానించిన మజీద్ కమిటీ సభ్యులు



అడ్డాకుల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన ఎం.డి ఖుద్దూస్ మక్కా మదీనాకు ఉంద్రా చేయుటకు వేళ్ళుచున్న సందర్భంగా అడ్డాకుల షోయే -బె - షుకూర్ మజీద్ కమిటి సభ్యులు మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహమద్, షబ్బీరు?ద్దూస్, నసీరోద్దీన్, ఛాంద్ పాషా, అజీజ్, షోయేబ్, మీరాన్, గౌస్ పాషా, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# సందెపు రాళ్ళ పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన సందెపురాళ్ల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. కీర్తిశేషులు ఆడెం లక్ష్మన్న కుమారుడు ఆడేం గోపి (సాయి గణేష్ మొబైల్స్) దాతలుగా మొదటి బహుమతి 8తులాల వెండిని విజేతగా నిలిచిన గుడెబల్లూర్ సూరి(116 కేజీలు) అందించగా, రెండవ బహుమతి కింద 5తులాల వెండి ని కున్ని నర్సింహ (111కేజీలు), మూడో బహుమతి కింద 2 తులాల వెండిని పంచదేవ్ పాడ్ నగేశ్ (105 కేజీలు)లకు అందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగానిలిచిన వారికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్యాంసుందర్ ఆచారి, ఆలయ ప్రధాన ధర్మకర్త ప్రాణేశా చారి, అరవింద చారి, సిబ్బంది శ్రీనివాస్, నేతలు అశోక్ గౌడ్, వాకిటి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 17 ప్రజా జ్యోతి



తెలకపల్లి మండలం కార్వంగ గ్రామానికి చెందిన రవీందర్ పురుగుల మందు తాగి నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పి వైద్యులను అడిగి ఆరోగ్యం వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

# సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా బోధన జరగాలి





**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ (టౌన్), డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా తరగతి గదిలో బోధన జరగాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ మరియు టెక్ మహేంద్ర వారు సంయుక్తంగా నిర్వహించిన జీవశాస్త్ర మరియు భౌతిక శారసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని నవంబర్లో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న సైన్సు ఉపాధ్యాయులకు మంగళవారం నాగర్కర్నూల్ పట్టణంలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో 73 మంది సైన్స్ ఉపాధ్యాయులకు తరగతి గదిలో వినియోగించే సైన్స్ ఇట్లు పంపిణీకి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగాకృతత్వంతో బోధిస్తే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల విజ్ఞాసనను సైన్స్ అధ్యాపకులే పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు శర్ఫోద్దీన్,శోభారాణి, జీవశాస్త్రం ఫోరం సభ్యుడు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి,నాగరాజు,కృష్ణారెడ్డి సత్యానంద్, రేవతి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులకు అండగా అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నేతల వినతి పత్రం సమర్పణ



**జడ్చర్ల డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

లగచర్ల రైతులకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకుపోవాడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ లంగచెర్ల రైతులు తమ భూములను లాక్కోవద్దని న్యాయబద్ధంగా పోరాటం చేస్తుంది అక్రమ అరెస్టులు చేసి కేసులు బనాయించి జైల్లో వేసారని అనారోగ్యంతో బాధపడుతున్న రైతులను బేడీలు వేసి ఆస్పత్రిలకు తరలించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న ప్రేమ ఏ పార్టీలో అర్థమవుతుందని ఇలాంటి సిగ్గుమాలిన పనులు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం మానుకొని లంకచర్ల రైతులపై పెట్టిన కేసులు అన్ని ఉపసంహరించి వారిని దేశరత్తుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వత రెడ్డి టిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# భీమా నమోదులో నిర్లక్ష్యం వద్దు



**-శ్రీనిధి రీజనల్ మేనేజర్ మహేందర్ కుమార్**

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా సంఘ సభ్యులకు వర్తింపజేస్తున్న లోన్ భీమా ప్రమాద బీమా నమోదులో ఎలాంటి అలసత్వం వహించకు వద్దని శ్రీనిధి నాగర్ కర్నూల్ రీజినల్ మేనేజర్ జి.మహేందర్ కుమార్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన మహిళ సంఘ సభ్యురాలు ప్రమాద భీమా వివరాల క్షేత్ర పరిశీలనకై సంఘ సభ్యులతో సమావేశ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ నిది మరియు బ్యాంకు లింకేజీ ద్వారా రుణం పొంది అనుకోని కారణాల రీత్యా మరణించిన సంఘ సభ్యురాలికి లోన్ భీమా వర్తిస్తుందని ప్రమాదవశాత్తు మరణించిన లేదా పూర్తి వైకల్యం పొందిన సంఘ సభ్యురాలికి పది లక్షల వరకు ప్రమాద బీమా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సభ్యురాలు మరణించిన వెంటనే వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని నిర్ణీత గడువులోగా నిర్దేశిత భీమా డాక్యుమెంట్లను సబ్మిట్ చేయడం ద్వారా ఇన్సూరెన్స్ వర్తించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ విక్రమ్ కుమార్, మెప్మా సి ఓ శంకర్, సిఎల్ఆర్పి పారిజాత, ఆర్పి, పలు సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

**కల్వకుర్తి డిసెంబర్ 17( ప్రజా జ్యోతి ):**



అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కుర్మిద్ద గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ కోరారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు దక్కుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏలేషా,నాయకులు శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక

**-మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలింపు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గద్వాల పట్టణానికి చెందిన ఆరాధ్య ఆరు సంవత్సరాల బాలికను వీధి కుక్క కాటు వేయడంతో తీవ్ర రక్త గాయం అయింది. ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గద్వాల పట్టణానికి చెందిన సారిక శేఖర్ గౌడ్ దంపతులు తన కూతురుతో కలిసి పట్టణంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న తన బంధువుల ఆనంద్ గౌడ్ ఇంటి దగ్గరికి రావడం జరిగింది. తల్లిదండ్రులు బందులతో ఇంట్లో మాట్లాడుతుండగా చిన్నారి బాలిక ఇంటి ముందల ఉన్న వాకిట్లో ఆటాడుకుంటుండగా అటువైపు వచ్చిన వీధి కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేసి కరవడంతో ఆ పాప ఎడమ కాలుకు తీవ్ర రక్త గాయం కావడంతో కాలనీవాసులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబనగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.



